


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 4, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు







కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు.

## ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం

# కాళేశ్వరం స్కాం

**కవిత కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించింది ... కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు**

**కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక సీట్ల గెలుపు బాధ్యత నాదే**

**కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు**

**మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం కేంద్ర సహాయ మంత్రి సంజయ్**

2లో

### సంకల్ప అవగాహన కార్యక్రమాలను

# కట్టుదిట్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



2లో

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త : సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే , కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యూ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### పీఏసీఎస్ కార్యదర్శుల బదిలీకి

## దారితీసిన

# అవకతవకలు..!

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీ..**

**లాంగ్ టర్మ్ పంట రుణాలపై అవినీతి ఆరోపణలు..!**

**రసీదు లేకుండా బిల్లులు.. బిల్లు లేకుండా రసీదులు**

**చెల్లించిన ప్రతి రూపాయికి జవాబు కోరుతున్న రైతు సంఘాలు.. ప్రారంభ ఆడిట్ తర్వాత జిల్లా స్థాయిలో బదిలీల తుఫాను.. రసీదు లేకుండానే వసూళ్లు..**

**పీఏసీఎస్ బదిలీల వెంట వెలుగులోకి అవకతవకలు**

కొడిమ్యాల, ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (PACS) కార్యాలయాల్లోకి అవకతవకల గాలి మళ్లీ ప్రవేశించింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బరువు చీటింగ్ నుంచి కటింగ్, ఎత్తివేతలు, రసీదుల్లేని వసూళ్లు, అలాగే సహకార సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చే లాంగ్ టర్మ్, క్రాప్ లోన్లపై సర్వీస్ ఛార్జీ పేరుతో అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న తరుణంలో జిల్లా అధికారులు పలువురు కార్యదర్శుల బదిలీలను అమలు చేశారు. బదిలీలు శిక్షాత్మకమా..? లేక ప్రాథమిక నివేదికల ఆధారంగా విచారణకు మార్గం సుగమం చేయడాని కేనా? అనే ప్రశ్నలు రైతు సంఘాలు లేవనెత్తుతున్నాయి.




2లో

## ప్రపంచంలో అత్యంత
# పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం

**కవిత కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించింది**

**కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు**

**కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక సీట్ల గెలుపు బాధ్యత నాదే**

**కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు**

**మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల స్కాం కేసులను సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. నక్సలిజం ఫిలాసఫీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి దానికి అనుకూలంగా మాట్లాడటం విడ్డూరమన్నారు. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన మంత్రి శ్రీధర్ బాబు,పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు.నక్సలైట్ల విషయంలో కేంద్రం వెరీ క్లియర్ గా ఉందని, వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతమొందించి తీరుతామని ఉద్ఘాటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు వచ్చిన రామచంద్రావుకు బీజేపీ శ్రేణులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మీ ్మ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో బండి సంజయ్ పాల్గొని ప్రసంగించారు.బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద్రరావు పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకమని తెలిపారు. కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ. ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు. రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం.బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించుకుంటారో... ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం. బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తాను అని తెలిపారు...తెలంగాణలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. 20 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క పైసా ఇయ్యని ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులు ఇవ్వకుండా మోసం చేసింది. కేంద్ర నిధుల కోసమే స్థానిక సంస్థలు నిర్వహించాలనుకుంటున్నారు. ఆ నిధుల కోసమే సీఎం ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మోదీ నిధులిస్తున్నారు. ఆయన వారసులుగా పోటీ చేస్తున్న బీజేపీ కార్యకర్తలను గెలిపించాలని ప్రజలను కోరుతున్నా.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చే లేదు. ఇండ్లు లేక జనం అల్లాడుతున్నరు. కేంద్ర నిధులు దారి మళ్లుతున్నాయి. 6 గ్యారంటీలపై చర్చ లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు లేక విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయి రోగులు బాధ పడుతున్నరు. ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నరు. వీటిపై అసలు అసెంబ్లీలో చర్చలే జరగడం లేదు. ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రజల దారి మళ్లించేందుకు అసెంబ్లిలో కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయనీ తెలిపారు.. కేసీఆర్ సొంత బిడ్డ కేసీఆర్ కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని మొట్టమొదట డిమాండ్ చేసింది నేనే. 20 నెలలుగా విచారణ చేయకుండా కేసును నీరుగార్చిన చరిత్ర కాంగ్రెస్ దే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ఎందుకు సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయడం లేదు? కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, అధికారుల ఇండ్లపై దాడుల్లో వందల, వేల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడ్డాయి... జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై చర్యలేవి? యాక్షన్ టేకెన్ రిపోర్ట్(ఏటీఆర్) ఏది? సీబీఐకి ఇచ్చి చేతులు దులుపుకుని కోర్టులో సరైన వాదనలు విన్పించకుండా కేసును నీరుగార్చి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాలనే కుట్రలు చేస్తారా? కాళేశ్వరంపై వాదనలు విన్పించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలైమంది. కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా ఆధారాలు చూపుతూ సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు... అట్లా రాయకుండా రెండేండ్లుగా ఎందుకు జాప్యం చేసి కేసును నీరుగార్చారు. ఏదేమైనా కాళేశ్వరం స్కాం బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలను గెలిపించేందుకు మేమంతా కష్టపడ్డాం. బీజేపీ కార్యకర్తల కమిట్ మెంట్, మొండి పట్టుదల, కసితోనే ఈ గెలుపు సాధ్యమైంది. రామచంద్రరావు ఈ బాధ్యత అప్పగించినా కష్టపడి పనిచేసేందుకు సిద్ధం. మీ నాయకత్వంలో పనిచేస్తూ తెలంగాణలో కాషాయ జెండా ఎగరేసేలా చేద్దాం. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఆదివాసీ గూడెంలకు, తండాలకు, మారుమూల పల్లెలకు అందిస్తాం. కార్యకర్తలారా... మీ అందరినీ గెలిపించుకునే బాధ్యత నాది. అట్లాగే గెలిసే అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తాం. సర్వే చేస్తున్నాం. ఇందులో వర్గాలకు తావు లేదు. అట్లాగే కష్టపడి పనిచేసే కార్యకర్తలు గెలిచే అవకాశం లేకపోతే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులిచ్చి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు...

# సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త :** సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యూ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు, కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి , అందుతున్న వివిధ ఉపాధి అవకాశాలపై 500 మంది మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ల కు సంపూర్ణ అవగాహన కల్పించి ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని ఉచితంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు డిగ్రీ, నర్సింగ్, మెడికల్, అగ్రికల్చర్ కళాశాలలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థల్లో జెండర్ సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ కిషోర్ స్వస్థ క్షేత్రం సందర్శించాలని, సానిటరీ పాడ్ వినియోగం , వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పై అవగాహన కల్పించాలని అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళల సేఫ్టీ కోసం ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించాలని, షీ టీమ్స్ బృందాల గురించి చర్చించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో మహిళల వేధింపుల గురించి చర్చించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు.

ఉన్నత చదువులు, నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలతో సెల్ఫీ తీసుకుంటూ సామాజిక సమాజంలో మహిళ అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని అన్నారు. బాలికలలో అనేమియా నిర్మూలన, మహిళలలో క్యాన్సర్ త్వరగా గుర్తింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలలు కళాశాలలో కమ్యూనిటీ ప్లేసెస్ లో అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పోస్కో యాక్ట్ గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి ్మరాజం, డి.ఆర్.డి.ఓ శేషాద్రి డిఈఓ వినోద్ కుమార్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎం , హెచ్ ఓ డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ కార్యదర్శుల బదిలీకి
# దారితీసిన అవకతవకలు..!

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీ..**

**లాంగ్ టర్మ్ పంట రుణాలపై అవినీతి ఆరోపణలు..!**

**రసీదు లేకుండా బిల్లులు.. బిల్లు లేకుండా రసీదులు**

**చెల్లించిన ప్రతి రూపాయికి జవాబు కోరుతున్న రైతు సంఘాలు**

**ప్రారంభ ఆడిట్ తర్వాత జిల్లా స్థాయిలో బదిలీల తుఫాను**

**రసీదు లేకుండానే వసూళ్లు..**

**పీఏసీఎస్ బదిలీల వెంట వెలుగులోకి అవకతవకలు**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (PACS) కార్యాలయాల్లోకి అవకతవకల గాలి మళ్లీ ప్రవేశించింది. ధాన్యం కొనుగోలు ఒంద్రాల్లో బరువు చీటింగ్ నుంచి కటింగ్, ఎత్తివేతలు, రసీదుల్లేని వసూళ్లు, అలాగే సహకార సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చే లాంగ్ టర్మ్, క్రాప్ లోన్లపై సర్వీస్ ఛార్జీ పేరుతో అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న తరుణంలో జిల్లా అధికారులు పలువురు కార్యదర్శుల బదిలీలను అమలు చేశారు. బదిలీలు శిక్షాత్మకమా..? లేక ప్రాథమిక నివేదికల ఆధారంగా విచారణకు మార్గం సుగమం చేయడాని కేనా? అనే ప్రశ్నలు రైతు సంఘాలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో తప్పుడు బరువులు, తేమ శాతం ఉందని ప్రతి క్వింటల్‌కు కోతలు విధించడం, టోకెన్, రసీదుల్లేని వసూళ్లు, మోస్తరు నుంచి లోడింగ్ అన్‌లోడింగ్ ఫీజుల పేరుతో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రవాణా కాంట్రాక్టర్లతో కలసికట్టుగా వసూలు, రికార్డుల్లో తగ్గిన ధాన్యం చూపి రైతులకు కుచ్చు టోపీలు పెడుతున్నారని సమాచారం. లాంగ్ టర్మ్, క్రాప్ లోన్ల మంజూరిలో సర్వీస్ ఛార్జీ, విమర్శ ఫీజు పేరుతో శాతం రసీదులు ఆలస్యంగా ఇవ్వడంతో అవినీతి జరగలేదని తెలపడానికి తావు లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాథమిక ఆడిట్, సర్ప్రైజ్ ఇన్‌స్పెక్షన్లలో క్యాష్‌బుక్, బ్యాంక్ స్టేట్‌మెంట్ తేడాలు, గోదాముల స్టాక్ రిజిస్టర్ అసమానతలు, రసీదు పుస్తకాల మిస్సింగ్ సీరీస్ నమోదు పరిశీలిస్తే అవకతవకలు బయట పడతాయని పేర్కొంటున్నారు. దీనిపై జిల్లా సహకార శాఖ అంతర్గతంగా ఫాక్ట్ ఫైండింగ్ టీములు ఏర్పాటు చేసి సంబంధిత కార్యదర్శులను బదిలీ చేయడానికి ప్రణాళికలు సిద్ధము చేయడం ఆశ్చర్య కరంగా ఉందని బదిలీలు చేపడితే గత కొన్ని సంవత్సరాల నుండి జరిగిన అవినీతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు విఫలం అవుతారా.. లేదా రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాలు అమలుపరిచి సఫలం అవుతారా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల వ్యవసాయ సహకార సంఘాలు మొత్తం సుమారు 100 పై చిలుకు ఉండగా అందులో 94 మంది సహకార సంఘాల కార్యదర్శుల బదిలీ చేపట్టి బదిలీల్లో జగిత్యాల జిల్లాలో 35 సహకార కార్యదర్శిలను బదిలీ చేయగా కొడిమ్యాల మండలంలో గల మూడు సహకార సంఘాలలో కార్యదర్శుల బదిలీలు కమిషనర్ ఆదేశాల మేరకు జరిగాయా లేదా ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు జరిగాయ లేదా కార్యదర్శులు తమ తమ సొంత శక్తులను ఉపయోగించి కమిషనర్ ఆదేశాలు బేఖాతరు చేసి మండలంలోనే ఇతర సహకార సంఘాలకు బదిలీలు జరగడంలో పరస్పర బదిలీలు జరిగాయని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇట్టి బదిలీలు సీనియర్ ప్రాతిపదికన నిర్వహించారా.. లేదా అవకతవకల మేరకు నిర్వహించారా.. బదిలీలలో సహకార సంఘాల కార్యదర్శులు బదిలీ చిత్ర విచిత్రంగా ఉందని మండల రైతులు వాపోతున్నారు. రెండు సహకార సంఘాల కార్యదర్శులను రాష్ట్రస్థాయి అధికారులు ప్రణాళిక ప్రకారం బదిలీ చేయగా వారు తమ అధికార బలాన్ని ఉపయోగించుకొని పరస్పరం బదిలీలకు పాల్పడినట్లు సమాచారం. ఈ కార్యదర్శులపై ఇప్పటికే పలు విమర్శలు ఏర్పడినట్లు సమాచారం ఈ కార్యదర్శులపై ఎవరైనా రైతులు గాని ఇతర అధికారులు గానీ విశ్లేషకులు గాని సమాచారం అడిగితే వారిని దృష్టిలో పెట్టుకొని వారికి సమయం వచ్చిన వేళ సమాచారం అడిగిన వారిపై తమ అధికార బలం ఉపయోగించి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కానీ ఫర్టిలైజర్ పంపిణీలో కానీ క్రాప్ లోను అందించడంలో గాని వసూళ్లలో తమ అధికారం చూపించి అనగదొక్కే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఇట్టి బదిలీ విషయంలో రాష్ట్రస్థాయి అధికారులు కమిషనర్ పూర్తి విశ్లేషణ చేసి బదిలీలు పారదర్శకంగా ఉండేలా బదిలీలలో అవకతవకలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల రైతుల ఆవేదన.



పరస్పర బదిలీలలో క్రింది స్థాయి ఉద్యోగులుగా ఉన్నవారు మాత్రమే బదిలీలు చేపట్టినట్లు తెలుసు కాని ఏకంగా వ్యవసాయ సహకార శాఖ చెక్ పవర్ గల కార్యదర్శులు పరస్పర బదిలీలు చేసుకోవడం పట్ల మండలంలో గల సహకార సంఘాలలో మరో కొత్త కోణం లో అవకతవకలకు కొత్త దారి చూపిస్తున్నట్లు రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థి దశ నుండే సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

## సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సైబర్ నేరాలు నివారణ , సైబర్ భద్రత పై సైబర్ జాగృత్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారుజిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు నివారణ సైబర్ భద్రత అవగాహన కొరకు ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృత్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు యువతకు ప్రజలకు సైబర్ భద్రత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు యువత ఎక్కువగా సోషల్ మీడియా ఆన్‌లైన్ గేమ్స్ బ్యాంకింగ్ యాప్‌లు డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని ప్రస్తుత కాలంలో వాట్స్ అప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడడం జరుగుతుంది కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని ఉపాధ్యాయులు




సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది అన్నారు కొంతమంది నకిలీ ఎస్ఎంఎస్ లేదా వాట్సప్ ద్వారా ఆర్టిఏ ఈ చలాన్ ఫ్రాడ్ మెసేజ్‌లు పంపిస్తూ మీ వాహనంపై పెండింగ్ ఛలాన్ ఉందని చెప్పడం అటువంటి లింకులు క్లిక్ చేస్తే మీ బ్యాంక్ వివరాలు మోసగాళ్లకు వెళ్ళే ప్రమాదం ఉంటుంది కావున పెండింగ్ ఛలాన్ వివరాలు ఎల్లప్పుడూ అధికారిక ఆర్టిఏ వెబ్‌సైట్ లేదా పార్కింగ్/ట్రాఫిక్ విభాగం అధికారిక యాప్ ద్వారానే చెక్ చేయాలి సోషల్ మీడియా లేదా మ్యాట్రిమోని సైట్లలో నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించి స్నేహం పెంచి డబ్బు కోరే ఘటనలు పెరుగుతున్నందున పరిచయం లేని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయకూడదని అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి తెలిపారు కొన్ని నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు లేదా బుకింగ్ లింకులు ఇచ్చి డబ్బు వసూలు చేస్తున్నందున ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్/యాప్ ద్వారానే బుకింగ్‌లు చేయాలని గూగుల్‌లో కనిపించే కస్టమర్ కేర్ నంబర్లను నమ్మకూడదన్నారు అలాగే సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్ క్రైమ్.జి ఓ వి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు తక్షణం సమాచారం ఇవ్వడం వలన బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ సూచనలను గమనించి ఆచరణలో పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ దినేష్ సైబర్ క్రైమ్ సిబ్బంది కళాశాల అధ్యాపకులు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## గణనాథున్ని దర్శించుకున్న బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు బుధవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేములవాడ పట్టణ ప్రజలపై గణేషుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా భగవంతరావు నగర్‌లోని గణేష్ మండపంలో గణనాథున్ని దర్శించుకొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు పొలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మచెట్టి విజయ్, నరాల శేఖర్, గోలి మహేష్ , సిరిగిరి చందు, మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, వాసాల శ్రీనివాస్, గడ్డం హనుమాన్లు, ప్రసాద్ రావు, ఈర్లపల్లి రాజు, గన్నమనేని రామారావు, వెంకట్ రెడ్డి, ప్రేమ్‌చారి, సందీప్, ఉమర్, రఫీక్, ఫర్వేజ్, రాసూరి రాజేశం, బత్తుల మహేందర్, అనిల్, సాయి పటేల్, సాయి గౌడ్ తదితరులున్నారు.

## పత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవో ఉపసంహరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

పత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవో ఉపసంహరించాలని సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం) జిల్లా నాయకులు ఎల్.బీమయ్య, మేరుగు చంద్రయ్య, గుమ్మడి వెంకన్న, నర్సింగ రావులు డిమాండ్ చేశారు. ఎస్‌కెఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్గాం మండల తహశీల్దార్‌కు బుధవారం వినతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదుల ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ జీవో జారీ చేసిందని, ఈ నిర్ణయం చేయడం వలన రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, దీనిని తక్షణమే వ్యతిరేకించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్, మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా,మండల నాయకులు ఆడెపు శంకర్, కట్ట తేజశ్వర్,గొట్టే తిరుపతి, బుదారపు దేవయ్య, పెండ్యాల ఓదెలు, రైతులు కొండ రాజయ్య, ఎల్.సంతోష్, ఈ.వైకుంఠం, సిహెచ్.రాజనర్సు తదితరులున్నారు.

## రాజన్న ఆలయాన్ని దర్శించుకున్న రాజమండ్రి ఇస్కాన్ ఆలయ అధ్యక్షుడు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను దక్షిణ భారత దేశ ఇస్కాన్ ఆలయాల అధ్యక్షుడు, రాజమండ్రి ఇస్కాన్ ఆలయ గురువు శ్రీ సత్యగోపినాథ్ దాస్ బుధవారం దర్శించుకున్నారు.ఈ సం దర్భంగా ఆయన స్వామివారికి ప్రీతికరంగా కోడె మొక్కులు సమర్పించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు, అర్చకులచే ఆశీర్వచనం పొందారు. ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస శర్మ సత్యగోపీనాథ్ శర్మకు శేషవస్త్రం సమర్పించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుల శ్రీకాంత్ చార్యులు, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ ఉన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎంపిక

చిగురుమామిడి, ప్రభాత వార్త:

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ సమక్షములో బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో గ్రామ శాఖ అధ్యక్షులుగా సిరివేణి సంపత్ కుమార్, కార్యదర్శిగా పోతర్ల శివాంజనేయులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న తరుణంలో చట్టసభల్లో బీసీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని పెంచవలసిన అవసరం ఉంది. అందుకుగాను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో గ్రామాల్లో బీసీ సంఘాన్ని పటిష్ట పరిచి బీసీ నాయకులను అధిక సంఖ్యలో గెలిపించు కోవడానికి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ప్రాతినిధ్యాన్ని పెంచుతాం అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చెల్పూరి విష్ణుమాచారి, మార్క రాజ్ కుమార్ మండల నాయకులు, గుడిసె మల్లికార్జున్, పెసరి శ్రీనివాస్, గంగుల లింగం యాదవ్, గుజ్జుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

ఎండపల్లి ప్రభాతవార్త:



విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మారేడుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది, స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన రైతు లింగాల చిన్నయ్య(50) రోజు వారి విధుల్లో భాగంగా మంగళవారం సాయంత్రం సమయంలో తను కౌలుకు చేస్తున్న వ్యవసాయ క్షేత్రానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి చాలా సమయం అయిన తిరిగి రాలేదని, రాత్రి సమయంలో ఆచూకీ కోసం ఆరా తీసిన దొరకలేదని బుధవారం ఉదయాన్నే,కుటుంబ సభ్యులు వ్యవసాయ క్షేత్రం పొలం వద్దకు వెళ్లి చూడగా లింగయ్య మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతునికి భార్య సుశీల ఇద్దరు పిల్లలు కుమార్తెలు కలిగి ఉన్నారు, కాగా కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న లింగాల చిన్నయ్య మృతితో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

■1.220 కేజీల గంజాయి స్వాధీనం



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డితో కలిసి అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కొత్తగూడెంకు చెందిన కోడూరి అభినవ్ వర్ధన్, గోదావరిఖనికి చెందిన చెరుకు శ్రీనివాస్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ వెనుక గల చెట్ల పొదల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రమేష్, సిబ్బందితో కలిసి వారి వద్ద నుంచి డ్రై గంజాయి పట్టుకొని, వారిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అనంతరం వారిని విచారించగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో అమ్ముతున్నామని తెలపడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారని, రిమాండ్‌కు పంపడం జరుగుతుందని ఎసిపి తెలిపారు. గంజాయి అమ్మే నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రమేష్, అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాస్, సదానందం, కానిస్టేబుల్స్ రమేష్, మధుకర్, మధుసూదన్‌లను ఎసిపి అభినందించారు.

## అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీ పట్టివేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



అక్రమంగా బియ్యం తరలిస్తున్న బియ్యం లారీని బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామశివారులో గల ఓ రైస్ మిల్ నుండి సరైన పత్రాలు లేకుండా బియ్యాన్ని తరలిస్తున్న సుమారు 280 క్వింటాల బియ్యాన్ని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న లారీని తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. కానిస్టేబుల్ లు రాజేష్, తిరుపతి, శ్రీను, మహిపాల్ ఉన్నారు..

# తెలంగాణ రాష్ట్ర ప్రజలను దోచుకొని కుట్రలు చేసింది

### కల్వకుంట్ల కుటుంబమే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం

**కోరుట్ల, ప్రభాతవార్త :** అభివృద్ధి పేరుతో అవినీతి, అక్రమాలకు తెరతీసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను దోచుకొని దాచుకొని మోసం చేసింది కల్వకుంట్ల కుటుంబమేనని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం ధ్వజమెత్తారు. కోరుట్ల పట్టణంలో బుధవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందే కాకుండా దొంగ తనం చేసిన నేరస్తుడే దొంగ దొంగ అని అరిచినట్టుగా టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి బయటకు వస్తే స్థానిక ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే 100 కోట్ల మేర కాలేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్ట్ బినామీలకి ఇచ్చి అవినీతికి పాల్పడిన విషయం బయటకు వస్తుందని, ధర్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, మీ నాయకుడు కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిన విషయం మర్చిపోయి , కోరుట్ల లో ధర్నా చేయడం



విడ్డూరమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేనప్పుడు సిబిఐ విచారణ ఆదేశిస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు...ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యకల నర్సయ్య, కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ విజయ్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉప అధ్యక్షుడు సైదు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధవేణి రవి తదితరులు పాల్గొన్నారు.

## యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### -- ఎస్ఐ అనిల్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

నేటి ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, యువత వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటి పై, నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా కేంద్రంకు చెందిన సైబర్ సెక్యూరిటి పోలీసు బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేటి రోజుల్లో విద్యార్థులు ప్రతి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆన్ లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల అలవాటుకు దూరంగా ఉండాలని, కొంత మంది ఫ్యాషన్ కోసం మత్తు పదార్థాలను అలవాటు చేసుకుంటున్నారని, దానివల్ల జీవితాలు పాడైతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ జ్యోత్స్న, కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది వెంకటేష్, వసీం అక్రమ్, అరుణ్, రవి, మాధవి, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.




## జిల్లా జడ్జి వెంకటేష్ ఎంజెపి పాఠశాల సందర్శన

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ లో గల ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ సందర్శించి పరిశీలించారు. ఇటీవల బాలికల పాఠశాలలో ఎలుకలు బాలికలను కరిచిన నేపథ్యంలో ఆయన పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులు, వంట గదులు, పిల్లలు నివసించే ప్రదేశాలను ఆయన చూసి ప్రిన్సిపల్ శారదకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. పరిసరాల పరిశుభ్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**-- విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి....**

ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విద్యార్థినులు, యువతుల పై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, యువత తెలిసి, తెలియక తప్పులు చేస్తున్నారని, అందుకే వారికి చట్టాలపై అవగాహన కల్పించామని అన్నారు. భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ టోల్ ఫ్రీ నంబర్ 15100 కు సంప్రదించాలని అన్నారు. ఈ సదస్సులో జిల్లా డిప్యూటి లీగల్ ఏఐడి కౌన్సిలింగ్ చార్జీ మహేష్, ఎస్ఐ యూనస్ అలీ, ప్రిన్సిపాల్ శారద, సిబ్బంది పాల్గొన్నారు.






## పరిశ్రమల స్థాపన కై అవగాహన సదస్సు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రమల స్థాపన పై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఎంఎస్ఎంఈ మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎన్ఎస్ఐసి నేషనల్ స్మాల్ ఇండస్ట్రీ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజర్ మేనేజర్ ముత్తు కుమారన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు మాత్రమే కాకుండా చిన్న పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగములు కల్పించాలని అన్నారు. దేశం యొక్క పారిశ్రామిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు పలు సాంకేతిక శాస్త్రాలను నేర్చుకుంటారని, విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ప్రయోగపూర్వకంగా నిర్వహించి, వస్తూ ఉత్పత్తి చేయగల అవకాశం చిన్న పరిశ్రమల స్థాపన వలన వీలవుతుందని అన్నారు. అకాడమిక్ డీన్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ చేసేందుకు, వస్తు ఉత్పత్తికి కావలసిన అన్ని సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ఈ సదస్సులో సమన్వయకర్త, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ కె. శంకరయ్య, ఎన్ఎస్ఎస్ ఇంచార్జిలు డాక్టర్ ఏ. జాన్సన్, డాక్టర్ వీరు నాయక్, వెంకటేష్, గంగాధర్, డాక్టర్ శ్యాం సుందర్, యాకూబ్, తిరుపతి పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## ఆకట్టుకున్న రామక్రిష్ణ డిగ్రీ ,పిజి కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు

... కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





పట్టణంలోని రామక్రిష్ణ డిగ్రీ !! పిజి కళాశాల లో తృతీయ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు " లుమిన 2025" ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్ ,కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ, కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, అధిక విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వినాయకుని మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో వద్ద ప్రత్యేక పూజలు అభిషేక, అర్చనలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రవీందర్ ప్రారంభించారు. అలాగే ..శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో ముఖ్య అతిథులుగా అన్నం అనిల్,డాక్టర్ రేగొండ రాజేష్,కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు,సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్,కార్యదర్శి ఆకుల మల్లిఖార్జున్,బీజేపీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు, కార్మికులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను వెంటనే బాగు చేయాలి

**-అధికారులు బాధ్యతతో చేయాలి**

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




వర్షాలతో వరదలకు దెబ్బతిన్న ప్రభుత్వ భవనాలు రోడ్లు ఇతర వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మరియు ఎంపీడీవోలతో ఈ జీ ఎస్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో (ఈజీఎస్ ) మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులపై



జిల్లాలోని గ్రామపంచాయతీ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగ్స్ స్కూల్ బిల్డింగ్స్ మరియు టాయిలెట్స్ పనులను వేగవంతంగా రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జిల్లా లో ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న అటువంటి ఆర్ అండ్ బి రోడ్లు మరియు భవనాలు మండలాల గ్రామాల ఇండ్లు జా తీయ రహదారులు అంగన్వాడీ భవనాలు స్కూల్ భవనాలు గాని విద్యుత్ స్తంభాలు కాలువలు దెబ్బతిన్నటువంటి వాటికి మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, జగిత్యాల మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, డి ఆర్ డి ఓ రఘువరన్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మద్దికుంట గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాబు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మద్దికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వడ్లూరి బాబును నియమిస్తున్నట్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్ బుధవారం తెలిపారు. మద్దికుంట గ్రామానికి చెం దిన వడ్లూరి బాబు చేస్తున్న సేవలను గుర్తించి నూతనంగా బాధ్యతలు అప్పగించినట్లు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మాజీ ఎంపీటీసీ చలగంటి సంపత్, మండల కాంగ్రెస్ నాయకులు బుర్ర శ్రీధర్ గౌడ్, కొండ్ర సురేష్, కనకం కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండలం కేంద్రంలో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. తదుపరి ఆయా గణేష్ మండపాల నిర్వాహకులు ఎమ్మెల్యే విజయరమణా రావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే తెలంగాణ కృత్రిమ యూరియా కొరత

**-రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ ధ్యేయం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అసమర్థ నిర్ణయాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే తెలంగాణాలో యూరియా కృత్రిమ కొరత ఏర్పడిందని బిజెపి సీనియర్ నాయకులు పల్లె సదానందం అన్నారు. రాష్ట్ర రైతాంగానికి యూరియా వెంటనే సరఫరా చేయాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్లో ఏఓ శ్రీనివాస్కు వినతి సమర్పించారు. అనంతరం సదానందం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కృతిమ కొరత సృష్టించడం వల్లనే సమస్య ఏర్పడిందని తెల్పి చెప్పారు. సహజంగా ఆగష్టు నెలలో యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందని, గత ఖరీఫ్ రబీ సీజన్లో 12.47లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రప్రభుత్వం సరఫరా చేయగా 10.43లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించారని తెలిపారు. 2లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాకుతో కొత్త ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగా, కేంద్రప్రభుత్వం రూ.2,236 సబ్సిడీని తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో యూరియా సమస్య తీవ్రంగా ఉందని, ఫర్టిలైజర్స్ దుకాణాల యాజమాన్యం రైతులకు అన్యాయం చేస్తూ, బయో ఫర్టిలైజర్స్ ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దుకాణా యాజమాన్యులంతా ఒక్కటై రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న యూరియాను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పర్స సమయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, పెంద్యాల కుమార్, బండ కరుణాకర్, రేవల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీ చేపట్టాలి

**-భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి**

**-ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**

మానకొండూర్ ప్రభాతవార్త :





మానకొండూరు చెరువులో శుక్రవారం నిర్వహించే వినాయక నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, భక్తులకు అన్ని విధాల సౌకర్యాలను కల్పించేలా తగు చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం మానకొండూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, రాజకీయ పక్షాల నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు లేక్ వ్యూ వద్ద మూడు పెద్ద క్రేన్లతో పాటు చిన్న క్రేన్లను అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. మానకొండూరు చెరువులో నిర్వహించే గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనానికి విచ్చే భక్తులకు చెరువు కట్ట వద్ద మంచినీరు,వైద్య సేవలు అన్ని విధాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికారులు నిమజ్జనం వద్ద అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘంలో చోటు చేసుకోకుండా పోలీస్ భారీ బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,డీపీఓ, మానకొండూర్ తాహసిల్దార్ విజయ్ కుమార్, సీఐ సంజీవ్, ఎంపీడీవో వరలక్ష్మి ,మానకొండూరు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, పిట్టల వెంకటేష్, బోట్ల కిషన్, చలిగంటి సంపత్, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, బెదర ప్రభాకర్, కొండ్ర సురేష్, బుర్ర శ్రీధర్, కనకం కుమార్, సంపత్ ,బుర్ర శ్రీకాంత్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో గణపతి వద్ద కుంకుమ పూజలు

ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ రమేష్, నాయకులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం వినాయకుని మండపంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా కుంకుమ పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై దికొండ రమేష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి ఓదెల మల్లన్న ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే సతీష్ తో పాటు ఇతర నాయకులు ఎస్సీ కాలనీ గణపతితో పాటు ఇతర గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు బాగా పండి ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణపతిని వేడుకున్నారు అనంతరం వినాయక మండపాల వద్ద అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తీర్థాల రాములు మాజీ వార్డు సభ్యులు కొండ్ర లక్ష్మణ్ దళిత సంఘం అధ్యక్షులు మాట్ల కుమార్ సంఘం మాజీ అధ్యక్షులు రాచర్ల ఓదెలు నాయకులు రేగుల సదానందం గోలి చంద్రమౌళి ముంజాల మధు శ్రీరాముల శ్రీనివాస్ బండారి కుమార్ రాచర్ల రమేష్ రేగుల రాజేశం మాట్ల రాజేశం కొండ్ర రవి రాచర్ల లక్ష్మణ్ రాచర్ల శ్రీనివాస్ రామంచ సతీష్ గడ్డం సురేష్ మహేష్ యూత్ సభ్యులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని నెలకొల్పిన ఫ్రెండ్స్ స్టార్ యూత్

మల్లాపూర్,ప్రభాతవార్త:

వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ స్టార్ యూత్ వినూత్న ఆలోచనలతో పర్యావరణహితమైన మట్టి వినాయకుడిని నెలకొల్పారు. కేవలం మట్టి విగ్రహమే కాకుండా, నవరాత్రుల అలంకరణ కూడా సహజసిద్ధంగా ఉండేలా ఏర్పాటు చేశారు. ప్రకృతి అందాలు:మర్రిచెట్టు ఊడలు, పచ్చని వరి పైరుతో అందంగా మంటపాన్ని అలంకరించారు. ప్రతిరోజూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకుని మోదుగ ఆకులతో తీర్థప్రసాదాలను అందిస్తున్నారు. చరిత్ర ప్రేరణ:బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలలో చైతన్యం కలిగించేందుకు వినాయక చవితిని ప్రారంభించారు. నేడు మాత్రం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయనిక రంగులు పర్యావరణాన్ని తీవ్రంగా కలుషితం చేస్తున్నాయి. అందుకే మట్టి వినాయకుల పూజను ప్రోత్సహిస్తూ పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. మొక్కలతో పర్యావరణ హితం:వినాయక నిమజ్జన రోజున ప్రతి ఇంటికి ఒక మొక్కను



అందించి ఒక వినాయకుడు ఒక మొక్క ఒక ప్రాణం అనే నినాదంతో సమాజంలో పర్యావరణ అవగాహన పెంపొందించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు లక్ష్మినారాయణ, నరేందర్ రాజు, భూమ రాజేష్, మారుతి, లక్ష్మణ్ , వెంకటేష్,శంకర్ రాజు నాగరాజు అంజయ్య దిలీప్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పునరుద్దరణ సూక్ష్మ అర్థశాస్త్రం తయారీలో మీనయ్య సేవలు అమోఘం

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య



మెట్ పల్లి,ప్రభాతవార్త:

బీ ఏ కోర్సులో 2025-2026 విద్యా సంవత్సరం ప్రథమ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం పునరుద్దరణ సూక్ష్మ అర్థశాస్త్రం ( రివైజ్డ్ మైక్రో ఎకనామిక్స్) పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో తయారు చేసిన నల్గొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు,రిటైర్డ్ ఎకనామిక్స్ ఉపన్యాసకులు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య సేవలు అమోఘమని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య ప్రశంసించారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున పునరుద్దరణ సిలబస్ ప్రకారం సూక్ష్మ అర్థశాస్త్రంఇంగ్లీష్ మీడియంకు సంబంధించిన మెటీరియల్ బుక్ ను కళాశాల సిబ్బంది,స్థానిక కళాశాలల అర్థశాస్త్రం ఉపన్యాసకులు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు మరియు రివైజ్డ్ మైక్రో ఎకనామిక్స్( పునరుద్దరణ సూక్ష్మ అర్థశాస్త్రం) బుక్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య చేసిన సేవలు అమోఘమని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో అర్థశాస్త్రం మెటీరియల్‌ను రూపొందించాలని ఆయన సూచించారు.అర్థశాస్త్రాన్ని సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ఎంతో మంది విద్యార్థులకు మీనయ్య ఆదర్శంగా నిలిచాడని ఆయన కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య సేవలు అర్థశాస్త్రం విద్యార్థులకు ఎంతో అవసరమని,అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు ఏ.మనోజ్ కుమార్,రాజ్ కుమార్,సత్యం,అంజయ్య, శ్రీకాంత్, దశరథం బోధనేతర సిబ్బంది శ్రీనివాస్,బాబు,లింగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళలు దోహదపడతాయి

జూలపల్లి,ప్రభాతవార్త:

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళా ఉత్సవాలు నిర్వహించినట్లు మండల విద్యాధికారిణి సరస్వతి అన్నారు కళా ఉత్సవ్ 2025 సమగ్ర శిక్ష లో భాగంగా స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి కళా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సరస్వతి పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వివిధ కళా రూపాలను ప్రదర్శించటం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు,కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.వోకల్ మ్యూజిక్ సోలో లో ఠాకూర్ స్నేహ,డాన్స్ సోలో ( క్లాసికల్ ) లో సిరివల్లి, శ్రీజలు, డాన్స్ గ్రూప్ ( ఫోక్, ట్రైబల్ ) నాన్ ఫిలింలో కేజీబీవి, జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, విద్యార్థులు,థియేటర్ గ్రూప్ ( షార్ట్ ప్లే,రోల్ ప్లే,మిమిక్రీ,మైమ్) లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జూలపల్లి, కుమ్మరికుంట విద్యార్థులు,విజువల్ ఆర్ట్స్ సోలో లో యం.విశ్వాంత్,విజువల్ ఆర్ట్స్ గ్రూప్ లో జడ్పీహెచ్ఎస్ కుమ్మరికుంట,ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ లో సాయిప్రియ లు విజేతలుగా నిలిచినట్లు ప్రకటించారు.విజేతలంతా జిల్లా స్థాయి కళా ఉత్సవాలలో పాల్గొననున్నట్లు విద్యాధికారిణి తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేలంపాటలో రూ.11116 ధర పలికిన ప్రెస్ క్లబ్‌లో వినాయకుని లడ్డు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పన్నాల లక్ష్మారెడ్డి (మన తెలంగాణ) రూ. 11116 ధరకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు లక్ష్మా రెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నిర్మాణం తర్వాత గత సంవత్సరం గణపతిని ఐదు రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావడం జర్నలిస్టుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు.జర్నలిస్టుల ఐకమత్యాన్ని చాటుతూ ప్రతి సంవత్సరం గణపతిని పూజించుకుందామన్నారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ గణపతి వద్ద జగిత్యాల డిఎస్పి రఘు చందర్, సీఐ కరుణాకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ పారిశ్రామికవేత్త కొండ లక్ష్మణ్, సీనియర్ పాత్రికేయులు రంగారావు, మేడిపల్లి వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, అలిశెట్టి మదన్ మోహన్, షఫీ హనుమంతు పటేల్, లక్ష్మణ్, సట్ల శ్రీనివాస్, రాజిరెడ్డి తో పాటు గాజుల శ్రీనివాస్, హరీష్, పిట్టల శీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా రెడ్డి జనరల్ ఆధ్వర్యంలో రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ వారు బుధవారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జనసేన సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

## సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సీఐ అనిల్ కుమార్ , ఎస్ఐ పబ్బ కిరణ్, కళాశాల విద్యార్థులకు, సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సిఐ అనిల్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎలాంటి పరిస్థితుల్లోనూ తెలియని నెంబర్ నుండి వచ్చిన కాల్స్ కి, మెసేజ్ లకు స్పందించవద్దని, ఇట్టి విషయాన్ని మీ కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, మిత్రులకు తెలియజేయాలని, ఎవరైనా మాదకద్రవ్యాలు తీసుకున్న, తీసుకున్నట్లు అనుమానం వచ్చిన వారి సమాచారాన్ని మా దృష్టికి తీసుకురావాలని లేదా మీ ఉపన్యాసకుల ద్వారా తెలియచేయాలని, అమ్మాయిలను ఎవరైనా వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన మా దృష్టికి తీసుకురావాలని,పోలీస్ శాఖ అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంగెం దేవారం, కళాశాల ఉపన్యాసకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిలు మంజూరు

### -కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ముగ్గురు మహిళల వైద్య ఖర్చుల కోసం రూ.5,50,000/ల విలువగల మూడు ఎల్ఓసిలు మంజూరు చేయించి, లబ్ధిదా రులకు అందచేసినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ హైదరాబాద్ నుండి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన గట్టు హరిణి కి రూ.2,50,000/లు,మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మామిడిశెట్టి మంజూషకు రూ.2,00,000/లు,ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన మెల్ల భూమక్క కు రూ.1,00,000/ రూపాయల విలువగల ఎల్ఓసిలను మంజూరు చేయించి,లబ్ధిదారులకు అందచేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,తన వంతుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## వేములవాడలో నేడే నిమజ్జనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో నేడు వినాయక నిమజ్జనం జరుగనుంది. నిమజ్జనానికి గుడి చెరువు ప్రాంగణంలో మున్సిపల్, పోలీసు, రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని వినాయక నిమజ్జనం ఊరేగింపు జరిగే అన్ని కూడళ్లలో విద్యుత్ లైట్లు అమర్చారు. రోడ్లపై ఉన్న చిన్న చిన్న గుంతలను మట్టితో పూడ్చి వేశారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. భారీ క్రేన్లను సిద్ధంగా ఉంచారు. నిమజ్జన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

### నిమజ్జనానికి భారీ పోలీస్ బందోబస్తు...

నేడు జరిగే వినాయక నిమజ్జన ఉత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి నేతృత్వంలో డీఎస్పీ, సిఐలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు వందలకు పైగా విగ్రహాలను నిమజ్జనం ప్రాంతానికి సురక్షితంగా తరలించేందుకు వినాయక మండపాల నిర్వాహకులకు రెండు రోజుల ముందుగానే అన్ని జాగ్రత్తలు, సూచనలు చేశారు. నిమజ్జనంలో డీజేలను నిషేధించారు. ఉదయం నుంచి ప్రారంభమయ్యే నిమజ్జన ఉత్సవాలు రాత్రి 10 గంటల కల్లా పూర్తయ్యేలా పోలీసులు కార్యాచరణ రూపొందించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు జరిగేందుకు పట్టణ ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలని సిఐ వీరప్రసాద్ కోరారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. తహసిల్దార్ మారుతి రెడ్డి అధ్యక్షతన బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి ్మ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండల వ్యాప్తంగా 84 కళ్యాణ లక్ష్మి ్మ. 10 షాదీ ముబారక్. 50 పైబడి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి ్మ చెక్కుల పంపిణీ ఉండదని బిఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక పెళ్లయిన



ప్రతి ఆడ కూతురికి అండగా ప్రభుత్వం తమ వంతు ఆర్థిక సహాయం గా కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్. సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతం సురేష్, నాయకులు రాఘవేందర్ రెడ్డి, అక్కపల్లి బాలయ్య, పిట్ల వెంకటి, గంగి స్వామి, వేముల అంజా గౌడ్, శెట్టి రవి, దేశెట్టి శేఖర్ లతోపాటు పలువురు నాయకులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*

సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యు పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు, కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి , అందుతున్న వివిధ ఉపాధి అవకాశాలపై 500 మంది మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.



మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత చదువులు, నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలతో సెల్ఫీ తీసుకుంటూ సామాజిక సమాజంలో మహిళ అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని అన్నారు. బాలికలలో అనేమియా నిర్మూలన, మహిళలలో క్యాన్సర్ త్వరగా గుర్తింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలలు కళాశాలలో కమ్యూనిటీ ప్లేసెస్ లో అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పోస్కో యాక్ట్ గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి ్మరాజం, డి.ఆర్.డి.ఓ శేషాద్రి డిఈఓ వినోద్ కుమార్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎం , హెచ్ ఓ డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వినతి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం మండల పరిషత్ అధికారికి వినతిపత్రం అందించారు. యూనియన్ మండల అధ్యక్షులు వర్కోలు మల్లయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు బైఠాయించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని, జీవో నంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వార వేతనాలు చెల్లించాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల 1తారీకు లేదా 5 తేదీ వరకు గ్రీన్ ఛానల్ ద్వార వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు ఉన్న అధికారులు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి మాకు న్యాయం



చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు సావణపెల్లి రాములు,ఉపాధ్యక్షులు బిగుళ్ళ అశోక్,ప్రధాన కార్యదర్శి కాసర్ల బాబు,కోశాధికారి బత్తుల ఎల్లయ్య,సలహాదారులు జుట్టు గీత,మచ్చ బాలయ్య,రథం నాగయ్యా,పండుగ రమేష్,మచ్చ జ్యోతి,దుబ్బ పద్మ పాల్గొన్నారు.

## మానకొండూరు నుండి వెల్ది వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

**ఆర్ అండ్ బి ఈఈ కీ వినతి పత్రం అందజేసిన వెల్ది యువకులు.**

*.మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూర్ నుండి వెల్ది గ్రామం వైపుగా వెళ్లే వేగురుపల్లి ప్రధాన రహదారి పై పూర్తిగా గుంతలు పడి ప్రయాణం చాలా నరకంగా ఉందని తక్షణమే రోడ్డు నూతనంగా నిర్మించాలని, లేదా తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ చారికి బుధవారం వెల్ది గ్రామ యువకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వెల్ది అక్షయ్ తో పాటు యువకులు మాట్లాడుతూ.. వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారిపై పలుచోట్ల కాల్వార్టు లు పూర్తిగా దెబ్బ తిన్నాయని, రోడ్డు అంతా గుంతలు గుంతలుగా మారి కరీంనగర్ వెళ్లాలంటే గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భారీ వర్షాలకు కురిసినప్పుడు వెల్ది గ్రామానికి రాకపోకలు నిలిచి పోతున్నాయని,రోడ్లు బాగాలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అధికారికి యువకులు వివరించారు. కరీంనగర్ నగరానికి నిరంతరం రాకపోకలు సాగించే రోడ్డు పూర్తిగా గుంతలతో అధ్వానంగా ఉన్నప్పటికీ అధికారుల వైఫల్యం వల్లనే రోడ్డు ఇలా మారిందని, ఈ రోడ్డు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ సగం పనులు చేసి, మిగతా సగాన్ని గాలికి వదిలేషాడని, కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే అతని టెండర్ రద్దు చేసి, కొత్త టెండర్ పిలవాలని, పనులు పూర్తి చేయని గుత్తెదారులని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని కోరారు. మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే రోడ్డుపై తక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున యువకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు మరమ్మత్తులు చేపడతామని గ్రామ యువతకు అధికారి ఈఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఅఖిల్ బాబా, బొబ్బిలి రాజశేఖర్, వెల్ది శ్రీకాంత్, కోసునం శ్యామ్, పప్పు శివ, పప్పు రాము, విక్కీ, సునీల్,వెంకట్ రావ్ గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.






## నూతన రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం మండలం గోరంటాల గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు బుధవారము రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, తహసిల్దార్ మారుతి రెడ్డి తో కలిసి నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యాన్ని అందజేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ అంజిరెడ్డి, అంజా గౌడ్ రేషన్ డీలర్ రవీందర్ రెడ్డి తోపాటు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలో ఆకస్మిక తనిఖీ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలంలోని కందికట్కూరు,రహీంఖాన్ పేట పల్లె దవాఖాన లో జిల్లా ఇమ్యునైజేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్,జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.చిన్న పిల్లలు మరియూ గర్భిణీ స్త్రీలకు ఇచ్చే టీకాలను పరిశీలన చేసి వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత తప్పనిసరిగా రెండు గంటల వరకు వైద్య సిబ్బంది అబ్జర్వేషన్ లోనే ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు ఆశాలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## నీటి ఎద్దడి నివారణకు మూడు బోర్లు మంజూరు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల కేంద్రంలో నీటి ఎద్దడి నివారణకు రూ. 4.50 వేలతో మూడు బోర్లు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ తెలిపారు. బుధవారము స్థానిక హనుమాన్ నగర్ లో ఎంపీడీవో అనుముల రాజేందర్ తో కలిసి నూతన బోరు ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని తెలుపడంతో తక్షణం స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ నిధులు ద్వారా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరు కి కృషి చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన మూడు బోర్లు సీతారాం బజార్, బ్రాహ్మణ వీధి, హనుమాన్ నగర్ లో వేయనున్నట్లు పేర్కొన్నారు.


# జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

**సీసీఎల్ఏ లోకేష్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదా రులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనం తరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 146 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు నిర్మాణం జరగలేదని ఇంటి నిర్మాణ కార్యక్రమానికి 3 లక్షల కాగితం ఇచ్చిన అది కాగితంగానే మిగిలి పోయిందని అమలు కాలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విదంగా ఇంటి నిర్మాణాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వడం లేదన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణం 20,000 కోట్ల నిధులతో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విదంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అమలు చేసి ప్రతి ఒక్కరు సన్నబియ్యం తినేల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తుందని తెలిపారు తన శేష జీవితాన్ని దళిత గిరిజన బీసీ బలహీన వర్గాలతో పాటు ఆర్థిక వెనుకబడిన ప్రజలు అందరికి తోడుగా ఉంటూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరే విదంగా కృషి చేస్తానని అన్నారు.



# బీర్ పూర్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల సమావేశం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో ఎస్ జి ఎఫ్ క్రీడల సమావేశం బీర్పూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్టు మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడల తేదీలను నిర్ణయించడం జరిగిందనీ, 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు బీర్పూర్ ఉన్నత పాఠశాలలో క్రీడలు జరుగుతాయి అని ఎం.ఈ.ఓ తెలిపినారు. 9 వ తేదీ న బాలికలకు కోకో కబడ్డీ వాలీబాల్ అండర్ 14 ,17 కేటగిరిలో పోటీలు నిర్వహిస్తామని, 10 వ తేదీ న అథ్లెటిక్స్ లో బాలబాలికలకు 11వ తేదీ న బాలుర కోకో కబడ్డీ వాలీబాల్ ఆటలు నిర్వహించడం జరుగునని తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనే వారందరికీ భోజన వసతి ఉంటుందనీ పాల్గొనే వారు 9వ తేదీ ఉదయం 9 గంటలకు బీర్పూర్ పాఠశాలలో రిపోర్ట్ చేయగలరనీ తెలిపారు. క్రీడలలో పాల్గొనాలనుకునే వారి వయస్సు అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ 2012 జనవరి తరువాత పుట్టి ఉండాలనీ అండర్ 17 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ 2009 జనవరి తరువాత పుట్టి ఉండాలన్నారు. ఎస్ జి ఎఫ్ క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే పి.డి లక్ష్మణ్ , 9866991606 ,పిడి మంజుల, ధరణి ,9573385169 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మండల విద్యాధికారి సిరుప నాగభూషణం , జెడ్పిహెచ్ఎస్ బీర్పూర్ హెచ్ఎం సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ,కే సత్యరాజ్ హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ కొల్వాయి ,కన్వీనర్ సిహెచ్ లక్ష్మణ్ పిడి , పిడి మంజుల, ధరణి , చంద్రశేఖర్, కే.వేణు, మధుసూదన్, చుక్కయ్య , , పీ.ఈ.టీ.లు మహేష్ మనోహర్ సంధ్య సుప్రియ పాల్గొన్నారు. .

# రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవసాయ కళాశాల కరీంనగర్ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రియ ఎరువుల వాడకం తయారీ విధానం గురించి తెలియజేశారు. అదేవిధంగా పంచగవ్య వేపాకు కషాయం తయారీ విధానం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు ప్రణీత, శృతి, శ్రావణి, దీప్తి, హరిణి, స్నేహలత, రైతులు తిరుపతి రెడ్డి, భూపతిరెడ్డి, కనకయ్య, రాఘవరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## మూడు లక్షల ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ మహంకాళి అశ్విని మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ జాగిరి శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి అశ్విని విషయాన్ని తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కొరకు 3 లక్షల రూపాయల ఎల్వోసీ నీ అశ్విని కుటుంబ సభ్యులకు అందజేశారు ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి అశ్విని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## వరదలకు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయి పరిశీలన

**-పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి**

**-జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్**

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఇటీవల కురిసిన వర్షాల వలన ,వరదల వలన, గోదారి పరిసర ప్రాంతలలో ని పలు గ్రామాలలో ప్రధానంగా పత్తి, వరి పంటలు నీటిలో మునిగిపోయయి.ఇసుక మేటలు వేసి, కోతలు జరిగి దెబ్బతినీ బారి పంట నష్టం జరిగిందని తెలుసుకొని బుధవారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ రంగసాగర్ గ్రామాము లోనీ పత్తి మరియు వరి పొలాలను మండల ఏ.ఒ, ఏ.ఈ.ఓ లతో కలిసి క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను పరిశీలన చేసి అంచనా చేయడం జరిగింధనీ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు. పంటల పరిశ్రమ డి ఏ ఓ రైతులతో మాట్లాడుతూ పాక్షికంగా దెబ్బ తిన్న పంటలను రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి రక్షించుకోవాలని వాటి గురించి వివరించి చెప్పడం జరిగింది.నష్టం జరిగిన పంటల వివరాలను ఏఈఓ లతో రైతు వారిగా, గ్రామాల వారిగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నష్టపరిహారం కోసం నివేదిక పంపిస్తున్నామని డి ఎ ఓ భాస్కర్ రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ ప్రదీప్ రెడ్డి, తిరుపతి నాయక్ ఏ ఈ ఓ అయ్యోరి వినోద్, రంగాసాగర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అభిమాని ఇంటికి వద్ద తేనేటి విందులో ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణం నాంపల్లికి చెందిన కుదురు బాల య్య గత ఎన్నికల్లో తను నిత్యం అమ్మే కూరగాయల బండిని తన ప్రచార సాధ నంగా చేసుకొని ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలువాలని గతంలో మైక్‌తో ప్రచారం నిర్వహించారు. ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన తరువాత నాంపల్లి సాలరామన్న పల్లిలో కుదురు బాలయ్య ఇంటికి బుధవారం వెళ్లారు. ఈ సందర్భంగా కుదురు బాలయ్య దంపతులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూతన వస్త్రాలు అందజేశారు. ఎన్నికల్లో మైక్ ద్వారా ప్రచారం చేసి గెలుపులో భాగస్వామ్యం కావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి : కలెక్టర్ పమేలా సత్పతి

**ఉపాధ్యాయుల సేవను వెలకట్టలేం**
**పాఠశాల విద్యలో జిల్లా ఆదర్శంగా నిలవాలి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివని,అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లిలాంటివారని,వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. చాలామంది పేద,మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వపాఠశాలకు వస్తారని,వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100శాతం పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందన్నారు.పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు.అవార్డు స్వీకరించినవారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గొప్పంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

**అనంతరం**

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలన్నారు.వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు.గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఎల్ యం డి నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని లోయర్ మానేరు జలాశయం కాకతీయ కెనాల్ నుంచి బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అధికారులతో కలిసి నీటిని విడుదల చేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాకతీయ కెనాల్ ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎల్ యం డి లో నీటి సామ్నర్థ్య 23 టీ ఎం సీ లకు ప్రస్తుతం 22.5 టీ ఎం సీ ల నీరు నిల్వ ఉందని ఎస్ఆర్ ఎస్పీ అధికారులు తెలిపారు. మిడ్ మానేరు జలాశయంతో పాటు ఇతర నీటి వనరుల నుంచి4200 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నట్లు తెలిపారు ప్రస్తుతం కాకతీయ కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు క్రమంగా ఈ నీటి విడుదలను పెంచుతామని అధికారులు తెలిపారు కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



రైతుల సౌకర్యం కొరకు గన్నేరువరం మండల పరిధిలోని జంగపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ నుస్తులాపూర్ ఆధ్వర్యంలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు ఎరువుల అమ్మకం కేంద్రమును ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా ఎరువుల సరఫరా లో ఇబ్బందుల దృష్ట్యా గన్నేరువరం మండలకేంద్రం లో ఒకే ఎరువుల అమ్మకపు కేంద్రం ఉండగా జంగపల్లి, గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకొని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుజ్జుల రవీందర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అల్వాల కోటి ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి సంఘం పాలకవర్గ సభ్యులు అటికం రవి గౌడ్, గంప వెంకన్న, బోయిని అంజయ్య , బోయిని రజిత, తిరుపతి , పురం శెట్టి బాలయ్య , రాజయ్య , రైతులు పాల్గొన్నారు.

## లిజనింగ్ స్కిల్ ద్వారా ఆంగ్ల భాష శిక్ష

చిగురుమామిడి, ప్రభాతవార్త:

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు సయ్యద్ ఇర్షాద్ అలీ ఆల్ ఇండియా రేడియో వారు ప్రసారం చేస్తున్న వార్తలను ప్రతిరోజు సాంఘిక మాధ్యమాల ద్వారా టీచర్స్, స్టూడెంట్స్ గ్రూపులలో షేర్ చేస్తు విద్యార్థులలో ఆంగ్ల భాష పట్ల ఆసక్తిని, నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నారు. ఆంగ్ల భాష నేర్చుకోవటంలో ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యూ ప్రక్రియలో మొదటి సోపానంగా భావించే లిజనింగ్ స్కిల్ ను విద్యార్థులకు ప్రతిరోజు ఉదయాన్నే అందిస్తున్నారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ ప్రతిరోజు పాఠశాలలో జరిగే మార్నింగ్ అసెంబ్లీలో వార్తలు వినిపించడానికి ఏ ఐ ఆర్ న్యూస్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నేటితో ఈ వార్తలు పంపించే ప్రక్రియ వేయి రోజులకు చేరుకోవడంతో ఆంగ్ల ఉపాధ్యాయుడైన సయ్యద్ ఇర్షాద్ అలీని వాట్సప్ గ్రూపులో జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ప్రశంసించారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయం లో న్యాయ విజ్ఞాన సదస్సు

**సీనియర్ సివిల్ జడ్జి న్యాయ విచారణ కార్యదర్శి కే వెంకటేష్**

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ కే వెంకటేష్ బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్య వివాహాలపై, ఫోక్సో చట్టం, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు తమకున్న సందేహాలకు సమాధానం ఇచ్చారు. పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్ , టాయిలెట్స్ లను ఇన్చార్జి ఎస్ ఓ సరళ తో పరిశీలించారు. విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా అనే విషయంలో నేరుగా విద్యార్థులతో సమాచారాన్ని సేకరించారు మౌలిక వసతులు అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో వంటగదిని క్లాస్ రూములను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం 9 మంది విద్యార్థినులు ఎలుకలు కరిచి అస్వస్థకు గురైన సంఘటనపై తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ని సన్మానించిన మండల నాయకులు

శంకరపట్నం, ప్రభాతవార్త:



బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వి.రామచంద్ర రావు ను బుధవారం బిజెపి పార్టీ శంకరపట్నం మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాడ వెంకట్ రెడ్డి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలివెల్లి సమ్మి రెడ్డి జిల్ల అధికార ప్రతి నీది దండు కొమరయ్య స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏనుగుల అనీల్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న కొరిమి సంతోష్


శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన కొరిమి సంతోష్ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆలుటోరియంలో కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ పురస్కారం అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం కరీంనగర్‌లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉద్యోగంచేస్తూ అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారు,ఈ అవార్డు రావడంపట్ల వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఏ,బుచ్చిరెడ్డి, కరస్పాండెంట్ ఏ,స్వరూప బుచ్చిరెడ్డి,ఉపాధ్యాయబృందం,క్రీడాసంఘాల బాధ్యులు, ఒలంపిక్ సంఘాల బాధ్యులు, ప్రభుత్వ ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## బీజేపీ చీఫ్ కి ఘన స్వాగతం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లాకు మొదటిసారి విచ్చేస్తున్న ఆయనకు రేణికుంట టోల్ ప్లాజా వద్ద తిమ్మాపూర్ మండలంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. గజ మాలలతో, షాలువాలతో ఆయనకు స్వాగతం పలికినా నాయకులు బోకేలు అందించారు. రేణికుంట నుండి భారీ వాహనాల ర్యాలీతో ఆయన అల్గునూర్ కి చేరుకున్నారు. అల్గునూర్ వద్ద కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తోపాటు మాజీ మేయర్ సునీల్ రావు, పార్టీ ముఖ్య నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకట రెడ్డి, సుగూర్తి జగదీశ్వరా చారి తదితరులు సన్మానించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి రాంచందర్ రావుతోపాటు బండి సంజయ్ పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీగా కరీంనగర్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరివేద మహిపాల్ రెడ్డి, రాజు యాదవ్, చింతం శ్రీనివాస్, వేల్పుల ఒడెలు, కుంభం శ్రీనివాస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు.. ఆర్టీసీ సరికొత్త వ్యూహం..

### డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడటం నిషేదం.. పైలేట్ ప్రాజెక్టుగా IIడిపోలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రతియేట రోడ్డు ప్రమాదాలలో వేలాది మంది మృత్యువాత పడుతుండగా అంతకుమించి జనం అంగవైకల్యం అవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల పరిధిలో సెప్టెంబర్ 1, సోమవారం నుండి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో బస్సులు నడిపే డ్రైవరన్నలు ఇక నుండి డ్యూటీలో ఉన్న సమయంలో సెల్‌ఫోన్‌ల వాడకం రాష్ట్ర ప్రభుత్వం నిషేదించింది. ఈ పథకం విజయవంతం కావడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 ఆర్టీసీ డిపోలు ఉండగా, వాటిలో 11డిపోలను పైలేట్ ప్రాజెక్టుగా తీసుకుని ఈ పథకాన్ని 1వ తేది నుండి అమలు చేస్తున్నారు. కరీంనగర్ పాత జిల్లా పరిదిలోని జగిత్యాల డిపోలో డ్రైవర్లు సెల్‌ఫోన్‌లు వాడడం నిషేదం అమలులోకి వచ్చింది విధుల్లో డ్రైవర్లు ఫోన్‌లు వాడడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం హెచ్చుగా ఉండడంతో ఆర్టీసీ అధికార యంత్రాంగం ఈ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం అమలవుతున్న 11డిపోలలో డ్రైవర్లు డ్యూటీ ఎక్కేముందు తమ సెల్‌ఫోన్‌లను డిపోలో డిపో మేనేజర్‌కు అప్పగిస్తారు. డ్రైవర్‌కు సంబంధించి ఎదైన ఎమర్జెన్సీ ఉంటే ఆ బస్సులో ఉండే కండక్టర్‌కు డిపో మేనేజర్ సూచనలు చేస్తారు. 90రోజుల పాటు ఈ పైలేట్ ప్రాజెక్టు నియమాలు పాటించాక 11డిపోలలో వచ్చే సత్ఫలితాలను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సెల్‌ఫోన్‌ల వాడడం నిషేదం పూర్తి అన్ని డిపోలలో అమలులోకి తీసుకురానున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఆర్టీసీ సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆర్టీసీ ప్రయాణికుల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఇదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరింత లోతుగా ప్రమాదాలపై సమాలోచనలు చేసి, కారు, లారీ, ఆటో, మోటర్ సైకిల్‌ల డ్రైవింగ్‌ల్లో వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లు మాట్లాడే వారిపై కఠినతరమైన నిబంధనలు అమలు చేస్తే మరిన్ని సత్ఫలితాలు వచ్చి రోడ్డు ప్రమాదాలను 90శాతం నివారించే అవకాశాలు ఉంటుందని ఆర్టీసీ ప్రయాణికులు వారి మనోభావాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల మనోభావాలను రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ సహకారంతో అమలులోకి తీసుకువస్తే.. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గిపోతాయని ప్రయాణికులు వాపోతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ గొప్ప నేతను కోల్పోయింది..

### సమ్మిరెడ్డి వర్ధంతి సభలో నేతల స్మృతులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి, ఇంటర్మీడియట్ వరకు చదివి విప్లవోద్యమం వైపు అడుగులు వేసి, కొంత కాలం తర్వాత కుటుంబ కారణాల వల్ల జనజీవన స్రవంతిలో కలిసి, ఉపాధి కోసం హైద్రాబాద్ వెళ్లిన పల్లెటూరి బిడ్డ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్‌లో ఇంతింతై.. వటుడింతై.. కాంగ్రెస్ మీడియా రాష్ట్ర ఇంచార్జిగా కాంగ్రెస్ వాయిస్ పత్రిక ప్రధాన సంపాదకుడిగా రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నో పదవులు అలంకరించిన జమ్మికుంట బిడ్డ తుమ్మేటి సమ్మిరెడ్డి మొదటి వర్ధంతి సభ బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో అశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మధ్యన కొనసాగింది. అంతకుముందుగానే జమ్మికుంట పట్టణ నడిబోడ్డున ఉన్న గాంధీచౌక్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, యండి సలీం, సాయిని రవి, పూదరి శివల ఆధ్వర్యంలో సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జమ్మికుంట గాంధీచౌక్‌లో, పట్టణంలోని శివాలయంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక తెలంగాణ ఆవిర్బావించిన తర్వాత సైతం రాష్ట్రంలో పాలకప్రభుత్వం ఏ పార్టీదైన తనను నమ్ముకున్న పేద ప్రజలకు మానవీయ కోణంలో సహాకారం అందించడంలో పార్టీలకు అతీతంగా ఒక గొప్ప లెజెండ్ నాయకుడిగా ఆయనకు హైద్రాబాద్ గాంధీభవన్ ప్రభుత్వ సచివాలయం, సిఎం చాంబర్‌తో పాటు మంత్రుల చాంబర్లు ఆయన వెల్లడానికి ఎప్పుడు రెడ్ కార్పెట్ వేసి ఉండేవి. నాటి ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత ప్రీతి పాత్రుడిగా ఉండి, " ఏ తమ్ముడు సమ్మి " అని ముఖ్యమంత్రుల నోట పిలిపించుకున్న తుమ్మేటి సమ్మిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో దక్షిణ భారతదేశంలోనే రెండోవ వ్యవసాయ కాటన్ మోడల్ మార్కెట్‌గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు రెండు సార్లు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించి, మార్కెట్‌లో కొట్లాది రూపాయల విలువ చేసే మార్కెట్ గోదాంలను ఇతర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కమలాపూర్ మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంలను మంజూరు చేయించుకుని, నిర్మాణాలు పూర్తి చేసిన ఘనత ఈ ప్రాంతంలో తుమ్మేటి సమ్మిరెడ్డికే దక్కుతుందని, ఈ ప్రాంత రైతాంగానికి, కర్షకులకు, కార్మికులకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఈ ప్రాంతం రైతాంగం నేటికి ఆయనను స్మరిస్తున్నారు. సమ్మిరెడ్డి జీవించినంత కాలం కాంగ్రెస్ పార్టీలోనే ఉండి, ఒక దశలో కొంత మంది రాజకీయ అగ్రనేత ఒత్తిళ్లకు తలొగ్గి ఈటల రాజేందర్ వెంట నడిచిన సమ్మిరెడ్డి తక్కువ కాలంలోనే తిరిగి సొంతగూడు కాంగ్రెస్‌కు చేరుకున్నారు. సమ్మిరెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్‌లో పనిచేసిన ముఖ్యమంత్రులతో పాటు మంత్రులతో కరీంనగర్ జిల్లా మంత్రులతో అత్యంత సన్నిహిత సంబంధం కల్గి ఉన్న నాయకుడు గాంధీభవన్ రాజకీయాలలో ఆరితేరిన వ్యక్తిగా దివంగత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి ఎం సత్యనారయణ రావు ప్రియశిష్యునిగా సమ్మిరెడ్డి ముద్ర వేసుకున్న వ్యక్తి. అలాంటి వ్యక్తి జమ్మికుంట రైతుబిడ్డ సంవత్సరం క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో ఒక్కసారిగా జమ్మికుంట ప్రాంతంలో ఒక ముఖ్యమైన నేతను ఈ ప్రాంత ప్రజలు కోల్పోయారు. ప్రస్తుత పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు మంచి సన్నిహిత్యం కల్గిన వ్యక్తి కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం. ఆయన సన్నిహితుడు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు కావడం సమ్మిరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో మంచి సమున్నత స్థానం దక్కే సమయంలో విధి వక్రీకరించింది. ఆయన లేని లోటు హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతంలో తీరని లోటుగానే మిగిలిపోయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సమ్మిరెడ్డి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సభలో జిల్లా డిసిసి ఉపాధ్యాక్షులు పింగిలి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్ రెడ్డి, ఖాజీపేట ఎసిపి ప్రశాంత్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, చిన్నింటి నాగేంద్ర, తిరుపతి శ్రీనివాస్, జువ్వాజీ కుమార్, దిడ్డి రామ్మోహన్, పాతకాల అనిల్, పూదరి రేణుక, కూతాడి రాజయ్యలతో పాటు పలువురు బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.




## రాష్ట్ర బిజెపి అధ్యక్షునికి.. హుజురాబాద్ పరిస్థితులు వివరించిన.. అధికార ప్రతినిధి రమారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లో జరిగిన పార్టీ పలు కార్యక్రమాలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో పాటు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు విచ్చేసిన సందర్భంగా జమ్మికుంట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి అగ్రనేతలను కలిసి వారికి అభినందనలు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అంచలంచెలుగా బలపడుతూ, చేరుకున్న స్థితిగతులను పార్టీ నేతలకు విన్నవించారు. 2021 ఉప ఎన్నికలలో ఈటల రాజేందర్‌ను భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఎన్ని శక్తులు అడ్డుకున్న నియోజకవర్గ ప్రజలు బిజెపి పార్టీని గుండెల్లో పెట్టుకుని ఈటల రాజేందర్‌ను అఖండ విజయాన్ని సాధించిన అంశాలను రమారెడ్డి గుర్తు చేసారు. నాటి నుండి బిజెపి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సారథ్యంలో ఎప్పటికప్పుడు రాష్ట్ర అధిష్టానం ఇస్తున్న పిలుపుకు స్పందిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాల, గ్రామాల నాయకులను ఒక తాటిపైకి తీసుకువస్తూ, పార్టీని బలోపేతం చేసినట్లు రమారెడ్డి రాష్ట్ర అగ్రనేతకు వివరించారు. రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని మీ అందరి ఆశీస్సులు నియోజకవర్గానికి అందించాలని రమారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావుకు విన్నవించారు. అందకు స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు హుజురాబాద్‌లో బిజెపి జెండాను రానున్న రోజుల్లో ఎగురవేస్తామని అందరు కష్టపడి ఐకమత్యంతో పనిచేయాలని ఆయన సూచించారు.



# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్‌లో ఇద్దరు ఉపాధ్యాయురాళ్లకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సన్మానించిన కలెక్టర్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గొల్లపల్లి శారదకు జిల్లా అధికార యంత్రాంగం ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేయగా, హుజురాబాద్ పట్టణంలోని కేరళ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న కాటం సౌజన్య ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వీరివురు ఎంపికయ్యారు. ఈ సందర్బంగా ఇరువురు ఉపాధ్యాయురాళ్లను బుధవారం కరీంనగర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఇరువురిని ఘనంగా శాలువాలతో సత్కరించి, మెమోంటోలు, ప్రశంస పత్రాలు అందజేసారు. ఇరువురు ఉపాద్యాయురాళ్లను మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ, మండల విధ్యాదికారి భూపతి శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల నేతలు, తోటి ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డు గ్రహీతలను అభినందించారు.



## హుజురాబాద్‌లో ఇద్దరు ఉపాధ్యాయురాళ్లకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సన్మానించిన కలెక్టర్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గొల్లపల్లి శారదకు జిల్లా అధికార యంత్రాంగం ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేయగా, హుజురాబాద్ పట్టణంలోని కేరళ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న కాటం సౌజన్య ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వీరివురు ఎంపికయ్యారు. ఈ సందర్బంగా ఇరువురు ఉపాధ్యాయురాళ్లను బుధవారం కరీంనగర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఇరువురిని ఘనంగా శాలువాలతో సత్కరించి, మెమోంటోలు, ప్రశంస పత్రాలు అందజేసారు. ఇరువురు ఉపాద్యాయురాళ్లను మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ, మండల విధ్యాదికారి భూపతి శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల నేతలు, తోటి ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డు గ్రహీతలను అభినందించారు.



# గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు ఉద్యోగాలు

**-డిగ్రీ విద్యార్హత ఉంటే గ్రేడ్3 క్లర్ పోస్టులకు అర్హత.**
**-గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశం.**
**- త్వరలోనే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వుల విడుదల.**
**- సీఎండీ ఎన్.బలరామ్**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51 వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి.గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు.తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ 3 క్లర్కు ఉద్యోగా లను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.

**ఇదీ నేపథ్యం.**

ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదినపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించారు. దీనిపై సంస్థ సీఎండీ ... ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి.సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.

## బ్యాక్ డేట్‌తో పదోన్నతులు కల్పించకుంటే ఆమరణ నిరాహార దీక్ష

**రామగుండం రీజియన్ సీ గ్రేడు సాధన సమితి ప్రతినిధులు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణిలో గత 6 ఏళ్లుగా ఒకే గ్రేడ్‌లో మగ్గుతున్నామని, అయినప్పటికీ యాజమాన్యం తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సెప్టెంబర్ 2021 బ్యాక్ డేట్‌తో కూడిన సీ గ్రేడ్ పదోన్నతులు ఇవ్వాలని, కాదని తమ ద్రోహం తలపెట్టే లేటెస్ట్ నోటిఫికేషన్ ఇస్తే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని రామగుండం రీజియన్ డీ గ్రేడ్ ఆపరేటర్లు హెచ్చరించారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యావత్ సింగరేణి వ్యాప్తంగానే అత్యధిక ఉత్పత్తి చేస్తున్న రామగుండం రీజియన్ డంపర్ ఆపరేటర్లపై ఇంతటి నిర్లక్ష్య వైఖరి సరికాదన్నారు. రామగుండం రీజియన్ లో పనిచేస్తున్న 2017 నోటిఫికేషన్ ఆపరేటర్లకు ఏ తరహా అన్యాయం జరిగిందో, 2021 నోటిఫికేషన్ ద్వారా ఉన్న ఆపరేటర్లకు కూడా అదే అన్యాయం జరుగుతుందన్నారు.ఈ సెప్టెంబర్ మాసంలో సీ గ్రేడ్ ప్రమోషన్లు



ఇప్పిస్తామని గుర్తింపు సంఘం చెప్పడం సంతోషమే కానీ బ్యాక్ డేట్‌తో ఇస్తేనే న్యాయం చేసినట్టు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 2021 బ్యాక్ డేట్‌తో సి గ్రేడ్ నోటిఫికేషన్ ఇప్పించడం సాధ్యం కాకపోతే వదిలేయాలన్నారు. అవసరమైతే న్యాయస్థానాల ద్వారానో, ఆందోళన కార్యక్రమాల ద్వారానో బ్యాక్ డేట్ నోటిఫికేషన్‌ను తాము ఇప్పించుకుంటామని అన్నారు. అనంతరం ఆర్జీ 2 ఎస్ఓటూజీఎం ఎం.రాముడుకు వినతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీ గ్రేడు సాధన సమితి ప్రతినిధులు సాలిగామ మల్లేశ్, అరిగేల సత్యనారాయణ, బుడిగే క్రాంతి, వేల్పుల తిరుపతి, కిరణ్ కుమార్, రవి, రాజిరెడ్డి, బండారి సాగర్, రాజ శేఖర్, విజయ్ కుమార్, గుర్రం రవి, కురిమిళ్ళ రవి, శ్రీకాంత్, సాహిత్, మామిడి అశోక్, మునువర్ అలీ, శ్రీనివాస్ రావు, సదానందం, కృష్ణ, సారంగి తదితరులున్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్‌లో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపల్లి జిల్లా స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను బుధవారం పెద్దపల్లి బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు 150 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పాల్గొన్నారు. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో 5గురు, సెకండరీ స్థాయిలో 5గురు విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక చేశారు. సెకండరీ పాఠశాల స్థాయిలో బి.విక్రాంత్, కే.భువన శ్రీ, ఎన్.పరమేష్, ఎస్.శ్రీ చరణ్, పి.అఖిల్, ఎలమెంటరీ స్థాయిలో బి.ఠాగూర్, ఎం.సిద్ధార్థ్, ఎండి సాదుల్లా బడా, సిహెచ్.(చైత్ర, సిహెచ్.విఙ్ఞ సాయి రాష్ట్రస్థాయి గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి మాధవి అభినందించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలు బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్, డిసిఈబి సెక్రటరీ డి.హనుమంతు, మండల విద్యాధికారి టి.సురేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అరుణ, గణిత ఫోరం సభ్యులు పి.హరి ప్రసాద్, అబ్దుల్ రావు, భరత్ రెడ్డి, జి.మోహన్, భౌతిక శాస్త్ర ఫోరం సభ్యులు జక్కం శ్రీనివాస్, ఆర్.రాజేశ్వరరావు, కే.జగదీశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ, జీవశాస్త్ర ఫోరం సభ్యులు జి.అంజన్ కుమార్, సాధన, కె. మహిపాల్ రెడ్డి, డి.శంకరయ్య పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని పెద్దపల్లి,రాఘవాపూర్‌లోని పలు మండపాల్లో గణనాథులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడేపు వెంకటేష్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## ట్రీ గార్డులను పరిశీలించిన డిఎల్పిఓ

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోబుధవారంఅవెన్యూ ప్లాంటేషన్, కుమ్మరికుంట గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ పెద్దపల్లి వెళ్లే ప్రధాన రహదారి వెంట మొక్కల పెంపకం వాటి సంరక్షణ విధానాలను డిఎల్పిఓ వేణుగోపాలరావు సందర్శించారు.మొక్కల సంరక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని టీ గార్డులను సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో సూరి, పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్,ఏపీఓ సదానందం,కొంకటి అజయ్,కూలీలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## గణనాథునికి 108 రకాల నైవేద్యాల సమర్పణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి అధికారులు,క్లరికల్ సిబ్బంది అందరూ కలిసికట్టుగా స్వామివారికి 108 రకాల నైవేద్యాలను తీసుకు వచ్చారు.ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నైవేద్యాలు సమర్పించారు.ప్రతి ఒక్కరిపై గణనాథుని కృపకటాక్షాలు ఉండాలని స్వామి వారిని పూజించారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారిని ధనలక్ష్మిబాయి, పర్చేస్ అధికారి భీమా, ఇతర అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంతరావు,సాంబశివరావు,వూట్ల దేవాచారి,ఇందురి సత్యనారాయణ, మురళీధర్, సంతోష్, ఓదెలు తదితరులున్నారు.

## తబితా ఆశ్రమంలో అన్నదానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఎన్టీపీసీ ఎజిఎం తడక శ్రీనివాస్‌సృజన దంపతుల కుమార్తె నక్షత్ర జన్మదిన వేడుకలు రామగుండంలోని తబితా ఆశ్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ చిన్నారులకు అన్నదాన చేశారు. సంధ్యారాణి మాట్లాడుతూ మన పుట్టిన రోజులను స్వప్రయోజనాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అనాథలు, ఆశ్రయార్హులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిల్లలతో పంచుకోవడం ఒక గొప్ప మానవీయ విలువ అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కన బాలు, బూడిద హర్ష, తోట రవి, కర్ణాకర్, ఆశ్రమ నిర్వహకులున్నారు.

## 3వ రోజు ప్రత్యేక శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖనిలోని పీజీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 3వ రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలను తొలగించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వైఎస్ఆర్ స్వచ్ఛభారత్ ప్రాధాన్యత, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవ్వాలిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్, దామర కొండ శంకర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

హిందూ ఉత్సవ సమితి

**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సామూహిక నిమజ్జనోత్సవాల్లో చొప్పదండి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయం నందు సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే శుక్రవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందని, తెలిపారుఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్ నాయకులు కటుకం మల్లిఖార్జున్, మోలుమూరి రమేష్,



దండె లింగన్న, దూస రాము, పొన్నాల తిరుపతి, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, దండే సత్యానందం, గుర్రం ఆనంద రెడ్డి, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చెట్టిపెల్లి కిషన్, ఉడుత శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, భోగ హరికిషన్, సిరిపురం లింగమూర్తి, ఆంజనేయులు, అను మంధ్ల లక్ష్మీరాజం, రాజు బద్దం శశి, స్వర్గం శ్రీనివాస్, జాగిరి రాజేందర్, ఎలిగేటి నాగరాజు, సంతోష్ గుప్తా, గుండ నర్సయ్య పాల్గొన్నారు.




# సాయి మందిరంలో దీపారాధన మహోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త,



విఘ్నేశ్వరుడి నవరాత్రోత్సవాల సందర్భంగాసాయిబాబా మందిరంలో 51 రకాల నైవేద్యాలు దీపారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దీపారాధన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.మహిళా సేవా సమితి సభ్యులు విఘ్నేశ్వరా స్వామి కి 51 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, అరుణ దంపతులు, దండె లింగన్న, దూస రాము, పిట్టల లచ్చన్న, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మినర్సయ్య, కటకం మల్లిఖార్జున్ బ్రాహ్మణపెల్లి నాగరాజు, కొత్తపెల్లి శ్రీనివాస్, సేవా సమితి సభ్యులు దండె లావణ్య, జమున,దూస లావణ్య,పిట్టల పద్మావతి, కటకం రమాదేవి, మంద విజయలక్ష్మి, స్వతంత్రభారతి, బ్రాహ్మణపెల్లి లత, కొత్తపెల్లి మంజుల, దూస శారధ,అరుణ,వెంగళ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా సిద్ధార్థ పాఠశాల ఉపాధ్యాయుని ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయులు గుమ్మడి రమేష్ ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యా యునిగా ఎంపికయ్యారు ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్లో ముందస్తుగా నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఆయన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందు కున్నారు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గుమ్మడి రమేష్ కు అవార్డును ప్రశంస పత్రం అందజేసి అభినందించారు ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు తమ పాఠశాలలో అత్యున్నత బోధనను అందిస్తున్నామని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్కు దీటుగా విద్యను అందిస్తున్నామని తెలిపారు

# ముగిసిన మండల స్థాయి క్రీడోత్సవాలు

*గంగాధర,ప్రభాత వార్త:*



గంగాధర మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం బాలుర విభాగంలో గంగాధర మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు ముగిశాయని ఎస్ జి ఫ్ మండల కార్యదర్శి బాబు శ్రీనివాస్ తెలిపారు.ఈ పోటీలలో మండలం లోని 12 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు 14 మరియు 17 సంవత్సరపు లోపు విభాగంలో, కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో క్రీడాకారులు పోటా పోటీగా క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆటలు రసవంతంగా సాగేలా పోట పడ్డారు. మండల స్థాయిలో జరిగిన పోటీలలో ప్రతిభావంతమైన క్రీడా కారులను ఎంపిక చేసినట్లు, ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని బాబు శ్రీనివాస్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో వ్యాయామ ఉపాధ్యాయులు హరికిషన్, రవీందర్, రాజబాబు, కృష్ణవేణి, రాకేష్, శివాజీ, ఏ రాకేష్, దివ్య లు పాల్గొన్నారు

# గణేష్ నగర్ లో ఘనంగా కుంకుమార్చన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని గణేష్ నగర్ లో ని వినాయక మండపంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు పండితులు మహిళలతో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు డీలర్ కొక్కుల రామ్ మోహన్ పాల్గొన్నారు

# కాకతీయ వరద కాలువలో పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ఇందిరమ్మ వరద కాలువ తోపాటు కాకతీయ ప్రధాన కాలువలో పూర్తిస్థాయిలో విడుదల చేయడం జరిగిందని దీనివల్ల కెనాల్ తో పాటు వరద కాలువ వెంబడి ప్రమాదకర స్థితిలో నీటి ప్రవాహం ప్రవహిస్తుందని ఇరిగేషన్ డి ఈ తిరుపతి తెలిపారు, ఈ మేరకు మంగళవారం మల్యాల మండలంలోని ప్రధాన కాలువ వరద కాలువలో ప్రవహిస్తున్న నీటి ఉధృతి ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రెండు రోజుల్లో వినాయకుల నిమజ్జనోత్సవాల సందర్భంగా , ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా సమీప ప్రజలు వినాయక మండలి నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, కాలువలో ప్రమాదకర స్థితిలో నీరు ప్రవహిస్తున్నందున ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ప్రమాదాలకు తావివ్వకుండా, సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు,సరదా గా కాలువ వెంబడి చేపల వేటకు వెళ్లొద్దని, అంతేకాకుండా ముఖ్యంగా చిన్నపిల్లలు, పశువుల కాపరులు , రైతులు నీటి ప్రవాహం పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు,

# ఉత్తమ ఉపాధ్యాయునిగా పసుపు నూరి శ్రీధర్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పసుపునూరి శ్రీధర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా కరీంనగర్లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశా రూ. అవార్డు పొందిన పసుపు నూరి శ్రీధర్ నుపాఠశాల ప్రధానో పాధ్యాయులు టి. విద్యాసాగర్ రావు ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య మాధవరపు శారద సంఘనపట్ల సురేందర్ సుంకే ఉమాదేవి బండ పెల్లి మల్లికార్జున్ జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ సి ఆర్ పి లు సురేందర్ రమేష్ అభినందించారు

# గ్రామపంచాయతి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

రెండు నెలల పెండింగ్ పడిన బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని జమ్మికుంట ఎంపిడివో కార్యాలయం ముందు గ్రామపంచాయతి కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇండిగా రవీందర్ రావు మాట్లాడుతూ... గ్రామపంచాయతి కార్మికులకు జూలై, ఆగస్టు రెండు నెలల జీతాలు అందజేయాలని, వెంటనే వాటిని అందించాలని, ప్రతి నెల 10వ తేదిలోపు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని, గతంలో ఇచ్చిన సబ్బులు, కొబ్బరినూనె, గ్లౌజులు, బూట్లు, బెల్లం, కార్మికుల భద్రతకు సంబంధించిన పరికరాలు ఇవ్వడం లేదని, ఈవోలను కూడా అమలు చేయకుండా కార్మికుల పట్ల వివక్షత చూపెడుతున్నారని ఆరోపించారు. అనంతరం ఎంపిడివోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లద్దునూరి కుమార్, మేకమల్ల రాము, నెల్లి మధునయ్య, గీత, తిరుపతి, ఎర్ర రమేష్. ఈర్ల నాగరాజు, గరిగంటి రవి, స్వప్న, వనిత, గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమి పూజ

**-ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:



ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులను మంజూరు చేయగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు..అనంతరం పలు వినాయకులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షి స్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుందని పేర్కొన్నారు..స్థానిక ప్రజల,మహిళలల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలోని రామకృష్ణపూర్ పల్లె వద్ద 5 లక్షలు,అచ్చయా కుంట వద్ద 5 లక్షలు,ఎల్లయ్య కుంట వద్ద 10 లక్షల నిధులతో బతుకమ్మ తెప్ప నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.పోచమ్మ కుంట వద్ద త్వరలోనే బతుకమ్మ తెప్ప నిర్మాణం చేస్తానని తెలిపారు.

**రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి**

రుద్రంగి మండల కేంద్రంలోని రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం కోసం ఇటీవల 47 కోట్లతో 132/33 కె.వి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.. రుద్రంగి ప్రజలకు రైతులకు లో వోల్టేజ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ఈ సబ్ స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు..రుద్రంగి మండలం తో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు.. ప్రతిరోజు పేద ప్రజల సమస్యల పరిష్కారాన్ని ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు..ఎల్లయ్యకుంటా నుంచి వచ్చే ఫీడర్ ఛానల్ మరమ్మతులకు 16 లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ఏఎంసి చైర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, ఎర్రం గంగ నర్సయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాదర్, ఇప్ప మహేష్, గడ్డం స్వామి, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, ఎర్రం రాజలింగం, ఎర్రం అరవింద్, ఎంగల మల్లేశం, నారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని ఇతర వినాయక మండపాలను ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం మహా అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరు సుఖశాంతులతో ఉంటూ పాడిపంటలు పండాలన్నారు. వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాల న్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు పులి సత్యం, ముస్కు ముకుంద రెడ్డి, సురేందర్ రావు,బాణాల రవీందర్ రెడ్డి,సంతపురి బాలు, ఇందూరి మధు, శ్రీనివాస్, చంటి ప్రసాద్, అజయ్, ధర్మపురి శ్రీనివాస్, దేవ స్వామి, దారం చంద్రం, మోతె బాబు,పోతురాజు రవి, లక్ష్మణ్, పొంచెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చదువుపై మక్కువ కలిగే విధంగా బోధన చేయాలి




**-తాసీల్దార్ పుష్పలత**

రుద్రంగి ప్రభాత వార్త:

సులవైన రీతిలో విద్యాబోధన చేసి విద్యార్థులకు చదువుపై మక్కువ కలిగే విధంగా కృషి చేయాలని తాసీల్దార్ పుష్పలత అన్నారు.బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టీఎల్ఎమ్ మేళాను ఎంపీడీఓ నటరాజ్, ఎంఈఓ రామకృష్ణలతో కలిసి తాసీల్దార్పుష్పలత ప్రారంభించారు. ఈ మేళలో మండలంలోన్ని అన్ని పాఠశాల ఉపాధ్యా యులు తమ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మేళలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి, పేద విద్యార్థువిద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. టీఎల్ఎమ్ వినియోగంపై దృష్టి సారిస్తూ సులవైన రీతిలో విద్యాబోధన చేస్తే విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు.బోధన సులభతరం అవుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ లను స్థానిక పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, న్యాయనిర్ణేతలుగా అంజలి, వసంతయ్య, సురేష్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా సిమెంట్ కుర్చీలు

ప్రభాతవార్త కొనరావుపేట:




బాధితులకు బాసటగా సిమెంట్ కుర్చీలు అందజేత. కోనరావుపేట మండల పోలీస్ స్టేషన్‌కు చేయూత ఫౌండే షన్ బానోత్ నరేష్ నాయక్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దారులకు బాసటగా సీమెంట్ కుర్చీలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యము మండల ప్రజలు వారి వారి సమస్యలపై కోనరావుపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్యలను తెలియజేస్తూ,ఫిర్యాదులు ఇచ్చే క్రమంలో బాధితులకు కూర్చోవడానికి పోలీస్ స్టేషన్‌లో చేయూత ఫౌం డేషన్ మరియు లైవ్ రాష్ట్ర ఇంచార్జ నరేష్ నా యక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ కు నాలుగు సిమెంట్ కుర్చీ లను అందజేశారు. ఫిర్యాదుదారులు, బాధితులు చేయూత ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ వార్త

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య**

చందుర్తి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాలను గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని వేముల వాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య అన్నారు, చందుర్తి మండలం మూడ పల్లి,ఎన్గల్ గ్రామాల్లో బుధవారం అంగన్వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మి కంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా గర్భిణీల ఎత్తుల, బరువులను తీశారు గర్భవతులకు బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు,ఐసిడిఎస్ సేవల గురించి ఆరోగ్య లక్ష్మి పథకం గురించి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు, అనంతరం అంగన్వాడి కేంద్రాల ఆవరణంలో కిచెన్ గార్డెన్ లో కూరగాయ విత్తనాలను నాటారు,ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అంగన్వాడి ఉపాధ్యాయులు రాధిక,పద్మ, రమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పోలింగ్ బూత్ సమావేశానికి తరలిన నాయకులు

చందుర్తి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమ్మేళనానికి చందుర్తి మండలం నుండి భాజపా మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు,ఈ సమ్మేళనానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరు కాగా ఈ కార్యక్రమానికి చందుర్తి మండలం నుండి బస్సులో తరలి వెళ్లారు, బిజెపి పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, హనుమయ్య చారి, సిర్రం తిరుపతి, హనుమయ్య చారి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పొంచేట్టి రాకేష్, షిరిడి మల్లేశం తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు

చందుర్తి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద బుధవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు, ప్రతి సంవత్సరం యువసేన యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడిని నెలకొల్పి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, కుంకుమ పూజలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,

# మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

**ముత్తారం,ప్రభాతవార్త:**

హైకోర్టులాయర్ దంపతులు వామనరావు నాగమణి ల హత్య కేసును సిబిఐకి అప్పగించడంతో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు మతిభ్రమించిందని,అందుకే మంత్రి శ్రీధర్‌బాబుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జడ్పీటీసి చొప్పరి సదానందం అన్నారు.ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య విలేకరులతో మాట్లాడారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్ళు పుట్ట మధు కమిషన్లకు కక్కుర్తి పడి బ్యారేజీల కింద



భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనలు చేస్తే అధికార మదంతో పోలీసులతో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, దాన్ని రైతులు ఇంకా మరువలేదన్నారు. పదేళ్ల కాలంలో ఏనాడు మంథని నియోజక వర్గంలో వంట నష్టం పరిహారం ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఒకవైపు ఆపరేషన్ సింధూర్‌తో విదేశాల నుండి రావాల్సి న యూరియా మన దేశానికి సరిపడా రాలేదని కేంద్ర ప్రభుత్వం చెప్తుంటే, ఇక్కడ చదువు లేని మిడిమిడి జ్ఞానంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేని యూరియా నిల్వలను సైతం మంత్రి శ్రీధర్ బాబుకు అంటగట్టడం నీ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. మరోసారి దుద్దిళ్ల కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లినేని బుచ్చంరావు, జాగిరి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు మెడగొని సతీష్, వకులారాణి శంకర్, మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, పెగడ కుమార్, తాళ్లపల్లి కుమార్, రాపల్లి రాజయ్య, అంబటి చంద్రమోళి తదితరులున్నారు.

మంథని వార్త

# సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి

**సత్యనారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాలర్పించిన నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**మంథని రూరల్,ప్రభాతవార్త:**

సహకార సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి అని నాఫ్స్కాబ్, కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు,బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు,మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.బుధవారం కరీంనగర్ లో కెడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు,మంథని మాజీ సింగిల్ విండో చైర్మన్ మాదాడి సత్యనారాయణ రెడ్డి ప్రథమవర్ధంతి సందర్భంగా సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యనారాయణరెడ్డి రాజకీయాల్లో చాలా అరుదు



గా ఉంటూ ఒక విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు అని అన్నారు. సత్యనారాయణ రెడ్డి సింగిల్‌విండో చైర్మన్,కెడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మంథని ప్రాంత రైతులకు సంఘం ద్వారా వివిధ రకాల రుణాలు అందించడం జరిగిందని అన్నారు. అంతేగాకుండా పెంకుటిల్లు లో ఉన్న సంఘ కార్యాలయానికి సత్యనారాయణ రెడ్డి, అప్పటి పాలకవర్గం సమిష్టి కృషితో పక్కా భవన నిర్మాణం కోసం డిసిఎంఎస్ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్యాలయ భవన నిర్మాణం, గోదాం నిర్మాణం చేపట్టారని అన్నారు. అంతేగాకుండా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో అప్పటి పౌర సరఫరాల శాఖమంత్రి,ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం తో సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించడానికి కేంద్రాల మంజూరు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులకు ఎరువుల కొరత లేకుండా తీర్చిన ఘనత సత్యనారాయణరెడ్డిదనిఅన్నారు. అలాగే సత్యనారాయణ రెడ్డి హాయాంలో వెంకటాపూర్ లో గోదాం నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సత్యనారాయణ రెడ్డి స్ఫూర్తిని కొనసాగిస్తూ సహకార సంఘాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డీజీఎం రవీందర్ రావు, మాజీఎంపీపీ మాదాడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాంపల్లి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవో ఉపసంహరించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవో ఉపసంహరించాలని సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం) జిల్లా నాయకులు ఎల్.బీమయ్య, మేరుగు చంద్రయ్య, గుమ్మడి వెంకన్న, నర్సింగ రావులు డిమాండ్ చేశారు. ఎస్‌కెఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్గాం మండల తహశీల్దార్‌కు బుధవారం వినతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలిగిస్తూ జీవో జారీ చేసిందని, ఈ నిర్ణయం చేయడం వలన రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, దీనిని తక్షణమే వ్యతిరేకించాల్సి న అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్, మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా, మండల నాయకులు ఆడెపు శంకర్, కట్ట తేజశ్వర్,గొట్టే తిరుపతి, బుదారపు దేవయ్య, పెండ్యాల ఓదెలు, రైతులు కొండ రాజయ్య, ఎల్.సంతోష్, ఈ.వైకుంఠం, సిహెచ్.రాజనర్సు తదితరులున్నారు.

## విద్యార్థి పై కుక్కల దాడి ఆసుపత్రికి తరలింపు

**పట్టించుకోని అధికారులు**

**ఎలిగేడు ,ప్రభాతవార్త:**

ఎలిగేడు మండలంలోని ముప్పిడి తోట గ్రామంలో విద్యార్థి అల్లి జయ ఆదిత్య తండ్రి మనోజ్ కుమార్ మంగళవారం ఉదయం షాపుకు పోయి తిరిగి ఇంటికి రావంగా కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయాలయ్యాయి ప్రథమ చికిత్స కొరకు వెంటనే పెద్దపల్లి సివిల్ ఆసుపత్రికి తరలించారు కుక్కలు గ్రామంలో సైర విహారం చేసిన కానీ అధికారులు పట్టించుకుంట లేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



## సోచ్ ఫౌండేషన్ కు విరాళం అందించిన విద్యార్థులు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం న్యూ బ్రిలియంట్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న సోచ్ ఫౌండేషన్ లోని అందుల ఆశ్రమ పాఠశాల నూతన భవన నిర్మాణం కొరకు విద్యార్థిని, విద్యార్థులు భారీగా విరాళాలను సేకరించి 19 వేల రూపాయలను సోచ్ ఫౌండేషన్ కు అందించారు.సమాజ నిర్మాణానికి విద్యార్థులు తమ వంతు సహాయంగా విద్యార్థులందరూ కలిసి ఇంత పెద్ద మొత్తం విరాళాలు ఇవ్వడం గర్వకారణమని మండల విద్యాధికారిణి సరస్వతి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ సత్యం, కోడూరి శ్రీనివాస్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు సోచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన గణపతి వద్ద నిర్వహించిన పూజలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ . అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

## గణేషు మండపం వద్ద అన్నప్రసాదం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు**

**ముత్తారం, ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద బుధవారం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.దాత కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమోళిగౌడ్ 25 కిలోల బియ్యాన్ని అందజేయగా, మండపం నిర్వహకులు ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,గణేషున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నరెడ్ల సదానందం, సుదాడి సంపత్‌రావు,అల్లాడి రాజు,తీగల శ్రీనివాసరావు, మారేడుగొండ మల్లయ్య, సొమారపు సంతు, స్వామి తదితరులున్నారు.

## విశ్వబ్రాహ్మణ వీధిలో గణనాథునికి 108 రకాల నైవేద్యాలు

**మంథని ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అయిన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వీధిలో హనుమాన్ దేవాలయంలో నెలకొల్పిన గణనాథునికి బుధవారం 108 రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా 108 పిండి ప్రమిదలతో స్వామివారికి దీపారాధన నిర్వహించారు. అ విఘ్నేశ్వరుని కృప కటక్షాలు అందరిమీదా ఉండాలని స్వామి వారిని పూజించారు. విశ్వబ్రా హ్మణ మహిళామణులు ఐఖ్యమత్యం చాటేలా అందరు కలిసికట్టుగా 108 రకాల ప్రసాదాలను ఇంటివద్ద స్వయంగా తయారు చేసుకుని ఎంతో భక్తిశ్రద్ధ లతో వాటిని తీసుకువచ్చి వినాయకునికి సమర్పించారు.పూజారి మియాపురం వెంకటేశ్వర్లు స్వామివారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఏకాదశి సందర్భంగా అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ వీధి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థి

**ముత్తారం, ప్రభాతవార్త:**



మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి సత్తాచాటాడు.రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పెద్దపల్లి జడ్పిహెచ్ఎస్ గర్ల్స్‌లో బుధవారం జరిగింది. ఈ పోటీలలో ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి విఙ్ఞ సాయి మంచి ప్రతిభ కనబరిచాడు. దీంతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా , మండల విద్యాధికారి హరిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు విఙ్ఞ సాయిని అభినందించారు.

# విద్యార్థులకు తేలిక పద్ధతిలో అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలి

-పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థులకు అర్థమయ్యేలా సులువైన పద్ధతి లో బోధన చేయాలని ఎస్సై కిరణ్ కుమార్ సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల స్థాయి టీఎల్ఎం మేళ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి తీసుకువచ్చిన బోధన అభ్యసన పరికరాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ సులువైన బోధన కోసం పిల్లలకు త్వరగా అర్థమయ్యేలా ఈ విధంగా కష్టమైనటువంటి విషయాలు పిల్లవాడికి ఎక్కువ కాలం గుర్తుండేందుకు ఇవి దూర పడతాయని అన్నారు. టి ఎల్ ఎం మేళకు తీసుకువచ్చిన ప్రదర్శనలలో ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులు ఇస్తూ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల



విద్యాధికారి సులోచన, ప్రధానోపాధ్యాయురాలు లలిత, శార ధ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు మల్లేశం, రాజమల్లు, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




## సిఐ రాం నర్సింహారెడ్డి

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్ల మోసాలు పెరిగిపోయాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి అన్నారు. ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియా వినియోగం పట్ల జాగ్రత్త వహించాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు మోసం చేయాలని ఉద్దేశంతో లాటరీ గెలుచుకున్నారని, బ్యాంకు ఖాతా అప్డేట్ చేసుకోవాలని సెల్ ఫోన్లకు లింకులు పంపిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని సూచించారు. అలాగే డిజిటల్ అరెస్ట్ పేరుతో డబ్బులు కాజేస్తున్నారని వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ మిత్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## గణనాథుని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ, గణేష్ మండపాల్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి కార్యవర్గ సభ్యులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి సందర్శించి, గణనాథుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు,వారికి గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులు , ఘన స్వాగతం పలికి,ఘన సన్మానం చేశారు, అలాగే స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు,అనంతరం వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులను, కోరారు. వీరి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, అద్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,కాంగ్రెస్ నాయకులు అమరగొండ సత్యనారాయణ, యువత పూదరి రమేష్ ,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు, నిర్వాహకులు ఉన్నారు.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో, వైశ్య భవన్ లో సత్యనారాయణ వ్రతం,రెడ్డి సంఘ భవనంలో కుంకుమ పూజ మండలంలోని చిల్వాకోడూరులో శ్రీ శివాజీ హిందూ సేన యూత్ వద్ద కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణచేశారు.రాఘవపట్నంలో రెడ్డి సంఘ భవనంలో, ఇస్రాజ్ పల్లెలో గణపతి మండపాలలో నెలకొల్పిన గణనాథుడిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ సుధాకర్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామి ప్రసాదం అందజేశారు. కార్యక్రమాలలో నిర్వహణ కమిటీ సభ్యులు,బిజెపి నాయకులు కస్తూరి సత్యం, ముత్యం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బత్తుల శ్రీనివాస్,భైరం రాయణ,చిల్వాకోడూర్ శివాజీ యూత్ సభ్యులు నక్క రవీందర్,గోట్కూరు చందు, తొట్ల సతీష్ భక్తులు పాల్గొన్నారు.

## అంతర్గాం ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంతర్గాం ఎంపిడిఓ కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పెండిరగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా అందరికీ గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ అడారి నర్సింగ రావు, కోశాధికారి దొంతుల పోచం, గ్రామ పంచాయతీ అధ్యక్షులు మలేం, సురేష్, ప్రధాన కార్యదర్శి తుడూరి శ్రీనివాస్, పెంద్రు మల్లారెడ్డి, పశువుల బీమయ్య, వరాల శ్యాం, బాణాల రాజేష్, దుర్గం శంకర్, కరుణాకర్, మల్లేష్, లక్ష్మి ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన నియామకం

వేములవాడ, ప్రభాతవార్త.



నమో మిషన్ వందే గోమాతరం గౌరవ అధ్యక్షులుగా కరుణాకర్ నియమితులయ్యారు. గోమాత రక్షణే ధ్యేయంగా, గోమాతలను కాపాడే రక్షకులుగా నమో మిషన్ వందే గోమాతరం సంస్థ నిర్వాహకులు వీర మద్ది ఆచారి ఫౌండర్గా నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి వలువురిని బుధవారం నియమించింది. వేములవాడ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజక వర్గ అధ్యక్షులు తొగరి కరుణాకర్కు బాధ్యతలు అప్పజెప్పింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, తనపై పూర్తి నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పిన వీరమద్ది ఆచారికి, జిల్లా బాధ్యులు సలీంలకు ధన్యవాదాలు తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి రాష్ట్ర నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలో జరిగే వినాయక నిమజ్జన ప్రాంతాన్ని బుధవారం సాయంత్రం బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ పరిశీలించారు. ఏర్పాట్ల గురించి అధికారులకు ఫోన్ చేసి తెలుసుకున్నారు. చెరువు ప్రాంతంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు శ్రీధర్, రాజు, హన్మండ్లు, కనకయ్య తదితరులున్నారు.

# ప్రాథమిక పాఠశాలల్లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

-మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ

ఎండపల్లి- ప్రభాతవార్త:

మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో బోధకులు ఆయాలుగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు, జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము ఆదేశాల మేరకు, ఎండపల్లి మండలంలోని పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు అనుమతి పొందిన ప్రాథమిక పాఠశాలలు అయినా గుల్లకోట పడకల్ కొత్తపేట పాత గూడూర్ పాఠశాలల నందు పనిచేయుటకు బోధకులు, ఆయాలను తాత్కాలిక పద్ధతిలో 10 నెలల కాలానికి నియమించుటకు ప్రకటన విడుదల చేయడం జరిగిందని బోధకులకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ లేదా తత్సమాన ప్రాథమిక విద్యా శిక్షణ చేసినవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని అలాగే ఆయా పోస్టులకు ఏడవ తరగతి చదివి ఉండాలని పూర్వ ప్రాథమిక బోధనలో అనుభవం ఉన్నవారికి ఈ పోస్టుల నియామకంలో , స్థానికత కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ పోస్టుల నియామకానికి గరిష్ట వయస్సు 44 సంవత్సరాలు అని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల వారికి నిబంధనల మేరకు సడలింపులు వర్తిస్తాయని అలాగే బోధకులకు నెల వారిగా వేతనం 8000 , అలాగే ఆయాలకు 6000 రూపాయలు ఉంటుందని ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువు సెప్టెంబర్ 6 వ తేదీ లోగా దరఖాస్తుతో పాటు వారి ధ్రువీకరణ పత్రాలను ఎండపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో ,అందజేయాలని వారు తెలిపారు.

# ఉద్యోగికి బదిలీ అనేది సహజం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఉద్యోగికి బదిలీ సహజమని సింగరేణి ఆర్జీ 1 జీఎం డీ.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి రామగుండం రీజియన్ జీఎం క్వాలిటీగా విధులు నిర్వహిస్తున్న డీ.కెబెద్య ఒడిశా 2నైనీ బొగ్గు గనులకు జీఎంగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా జీఎం కార్యాలయంలో బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రామగుండం రీజియన్లో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఓటుజీఎం రమేష్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, ఇతర అధికారులు చిలుక శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్, సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, బీమా, బ్రహ్మాజీ, లక్ష్మి ్మరాజం, వసంత కుమార్ తదితరులున్నారు.

# ఎంపిటిసిలుగా, జెడ్పిటిసిలుగా గెలుపొందుతే అభివృద్ధి పనులకు సొమ్ము అందిస్తా

## కేంద్ర మంత్రి బండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



గతంలో గ్రామపంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైతే బహుమానంగా ఆ గ్రామానికి 5లక్షల బహుమతి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వాలు ఈరోజు వరకు ఏడేండ్లు గడిచిన ఎక్కడ ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని, మాట ఇచ్చి మడమ తిప్పే సంస్కృతి భారతీయ జనతా పార్టీకి లేదని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సింబల్‌తో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో గెలుపొందే ఎంపిటిసిలకు 5లక్షల రూపాయలు, జెడ్పిటిసిలకు 10లక్షల రూపాయలు ఆ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే బాధ్యత నాది అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ బుధవారం పార్టీ సంస్థాగత నాయకుల సదస్సులో జిల్లాలో బలమైన హామీ ఇచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజల్లో బలముండి ప్రజల సేవకులుగా ఉన్న వ్యక్తులకు తన చేతుల మీదుగానే పార్లమెంట్ పరిధిలో పార్టీ కోసం పనిచేసిన వారికి భిఫాంలు ఇస్తామని అంతటితో సరిపెట్టుకోకుండా అందరిని గెలిపించుకుంటామని బండి సంజయ్ కుమార్ బలమైన హామీ ఇవ్వడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఒక్కసారిగా క్లౌడ్ బ్లాస్ అయినంత పనిగా బిజెపి శ్రేణులు ఆలోచనలో పడ్డారు. ఇంత కాలం హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ ఏ రాజకీయ పార్టీలో ఆ పార్టీలో ఆయనతో కొనసాగిన వారి సంఖ్య అదికంగా ఉండగా, విద్యార్థి దశ నుండే ఎబివిపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్‌లలో నియమ నిబద్ధతతో పుట్టి పెరిగిన బిజెపి శ్రేణులు ఉన్నారు. ఇటీవల కాలంలో మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ల మధ్య రాజకీయంగా కొంత మేరకు నీలి మెఘాలు కమ్ముకోవడం పరోక్షంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్న సంఘటనలు మీడియాలో రావడంతో నెల రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని నమ్ముకుని ఉన్న నేతలు, గత 20ఏళ్లుగా ఈటల రాజేందర్‌నే నమ్ముకుని ఉన్న నేతలు రాజకీయ డోలయమానంలో ఊగిసలాడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలైన కరీంనగర్, చొప్పదండి, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీ బలమైన అభ్యర్థులను ఎంపిక చేసుకుని, వారందరికి పార్టీ భిఫాంలు తన నియోజకవర్గంలో తన చేతుల మీదుగా ఇచ్చి వారిని గెలిపించుకుని వారి టిరిటోరియల్ కాన్సిస్టెంట్సేని పరిధిలో ఎంపిటిసిలకు 5లక్షలు, జెడ్పిటిసిలకు 10 లక్షలు అభివృద్ధి పనుల కోసం సొమ్ము ఇస్తానని బూత్ లెవల్ పార్టీ అధ్యక్షులతో జరిగిన సమావేశంలో బండి సంజయ్ కుమార్ హామీ ఇవ్వడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులకు బిజెపి భిఫాంలు దక్కుతాయన్న భరోసా ఉన్నప్పటికి, ఈటల రాజేందర్ అనుచరులుగా ముద్రపడ్డ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు సభ్యుడు, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి సభ్యులకు భిఫాంలు దక్కుతాయన్న..? అభద్రత భావంలో ఈటల అనుచరులు కొంత మేరకు లోలోపల మదన పడిపోతున్నట్లు పార్టీ శ్రేణులు ప్రభాతవార్తతో వారి మనోభావాన్ని వ్యక్తం చేసారు. ఏదిఎమైనప్పటికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తాన చేతుల మీదుగా భిఫాంలు ఇచ్చి, తానే గెలిపించుకుంటానన్న మాటలు బిజెపి పార్టీ శ్రేణుల్లో ఏనుగు నెక్కినంత బలాన్ని ఇచ్చాయి.

# క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు




## ❖తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. బుధవారం క్రైస్తవ సంక్షేమం పై తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాస్టర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు ఏవైనా సమస్యలు ఉంటే సోమవారం జరిగే కార్యక్రమంలో సమర్పించాలని, ప్రాధాన్యత అంశంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 571 అనుసరించి అవకాశం మేరకు భూ కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత లింకు డాక్యుమెంట్స్ సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చర్చీల నిర్మాణానికి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు 15 రోజుల లోగా జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం 15 రోజులలో మీసేవ యాక్ట్ సిటీజన్ చార్టర్ ప్రకారం జారీ చేస్తామని అన్నారు. చర్చిల నిర్మాణానికి ఆన్లైన్లో అన్ని పర్మిషన్లు తీసుకున్న తర్వాత పనులు మొదలు పెట్టాలని అన్నారు .ఎస్సీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవకాశం మేరకు పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రుణాలకు క్రిస్టియన్ మతం తీసుకున్న వారు అందరూ అర్హులు అవుతారని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ.భారతి జిల్లాలోని పాస్టర్స్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు అభినందనలు

చిగురు మామిడి, ప్రభాతవార్త:

చిగురుమామిడి మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న చీల పద్మ, ముది మాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వినయధర రాజు, ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సవిత, తెలంగాణ మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ముక్తి ప్రసాద్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు విద్యాశాఖ తెలిపింది. బుధవారం కరీంనగర్ లోని కలెక్టర్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ ఉత్తమ ఉపాధ్యాయులను మెమొంటో,ప్రశంసా పత్రంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులందరినీ మండల విద్యాధికారి పావని, జిల్లా సెక్టరల్ అధికారి అశోక్ రెడ్డి అభినందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపిమండలంలోని చిగురుమామిడి, ముల్కనూర్, రామంచ, ముది మాణిక్యం, ఇందుర్తి,నవాబుపేట, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ గ్రామాలలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కేజీబీవీ పాఠశాలలో 202425 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత పొందడంతో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందజేసి, అభినందించారు.



# గణపతికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే విజ్జన్న



ఓదెల, ప్రభాతవార్త:

వినాయక నవత్రులను పురస్కరించుకొని బుధవారం ఓదెల మండలంలోని వివిధ గ్రామాల్లో పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ను ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగేగణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య ఓదెల మల్లన్న డైరెక్టర్ కట్కూరి సమ్మిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ జాగిరి కిషోర్ ఉడిగే సదయ్య జాగిరి అంజి గౌడ్ రెడ్డి రజినీ కాంత్ మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా మండపాల కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా అయ్యప్ప స్వామి గుడి నుండి అమర్ నగర్, మజీద్ చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా మినీ ట్యాంక్ బండ్ వరకు శోభాయాత్ర ఏర్పాట్లను బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను, ఎలక్ట్రిసిటీ, జియో ఫైబర్, డిష్ వైర్లను గుర్తించి సంబంధిత అధికారులకు తొలగించవలసిందిగా ఆదేశించారు. అలాగే శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని దుకాణదారులు వారి దుకాణాల ముందు ఉన్నటువంటి సామాన్లను, వాహనాలను పెట్టరాదని, పెట్టిన యెడల ట్రాఫిక్ పోలీసు వారు తీసుకువెళ్లడం జరుగుతుందని, దుకాణ యజమానులు గమనించవలసిందిగా సూచించారు. !!ప్రతి మండప నిర్వాహకులు పోలీసు వారు తెలియజేసిన విధంగా శుక్రవారం రోజు రాత్రి 12 గంటల వరకు ఆహ్లాదకరమైన వాతావరణంలో గణనాథుల నిమజ్జనం చేసుకోవాలని, అలాగే ఎలక్ట్రిసిటీ వైర్ల పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలను వెంట తీసుకురాకూడదని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వారి ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్ వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, రెండు భారీ క్రేన్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ మున్సిపల్, పోలీస్ వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, !!గంగయ్య, ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఎలక్ట్రిసిటీ డిఇ తిరుపతి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్ మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఎలక్ట్రిసిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణపతి వద్ద నిర్వహించిన పూజలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ .అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.



# సిఐటియు జిల్లా 12వ మహాసభను జయప్రదం చేయాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఆల్ మండల హమాలి యూనియన్ సిఐటియు జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల హమాలీల విస్తృత జనరల్ బాడీ సమావేశం జమ్మికుంట మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు ఆల్ మండల్ హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుందని, అదే విధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం జరిగిందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, పని భారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఈ మహాసభలలో చర్చించి రాబోవు రెండు




సంవత్సరాల కాలంలో పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జమ్మికుంట మండలం హమాలి యూనియన్ కమిటి వేసుకోవడం జరిగింది. ఈ కమిటిలో ఆల్ మండల్ హమాలి యూనియన్ మండల అధ్యక్షులుగా జక్కుల రమేష్ యాదవ్, కార్యదర్శి ముద్దమల్ల కుమార్, కోశాధికారి రాచపల్లి ఐలయ్య, కమిటి సభ్యులు చల్ల కుమార్, ఎం. రాజయ్య పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం జన సంఘం మండల కమిటి ఎన్నిక

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు, అధ్యక్షులు తూర్పాటి లింగయ్య ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట మండలం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. బేడ బుడగ జంగం, జన సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడిగా తూర్పాటి సాయిలు, ప్రధాన కార్యదర్శిగా రేవెల్లి సాయన్న, జమ్మికుంట టౌన్ అధ్యక్షులుగా తూర్పాటి శివ, జమ్మికుంట టౌన్ ఉపాధ్యాయులుగా తూర్పాటి శంకర్, జమ్మికుంట టౌన్ ప్రధాన కార్యదర్శిగా చేర్ల కుమార్, టౌన్ కోశాధికారిగా పత్తి పాపారావు, టౌన్ ఆర్గనైజర్ తూర్పాటి రాజు, టౌన్ జాయింట్ సెక్రెటరి పర్సనల్ సమ్మయ్య, టౌన్ కార్యవర్గ సభ్యులు తూర్పాటి సారయ్య, తూర్పాటి ఎల్లయ్య, తూర్పాటి మారయ్య, తూర్పాటి ఎల్లయ్య, మూర్తి రాజయ్య, తూర్పాటి లక్ష్మణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానరాశి జాన్, రేవెల్లి వెంకటేష్, మోతే సుమన్, తూర్పాటి తులసిరామ్, తూర్పాటి రాజు, తూర్పాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులు బారి నుండి ప్రజలను రక్షించాలి

ప్రతి ఇల్లు కోతుల సమస్యతో గాయాల పాలయింది.

పసర చౌరస్తాలో సిపిఎం ప్లే కార్డులతో విన్నత ప్రదర్శన

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ డిమాండ్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామంలో కోతుల బారి నుండి ప్రభుత్వం ప్రజలను కాపాడాలని, సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కోతుల సమస్య పరిష్కరించాలని ప్లే కార్డులతో చౌరస్తాలో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, పసర గ్రామంలో ప్రతి ఇల్లు కోతుల సమస్యతో బాధ పడుతుందని తెలిపారు. ఇప్పటికే వేలాదిమంది కోతుల బారినపడి గాయాల పాలయ్యారని అన్నారు. ఇండ్లల్లో ఉన్న సామాన్లకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. చిన్నపిల్లలు బిక్కుబిక్కుమంటు భయాందోళన చెందుతున్నారని అన్నారు. స్కూల్ విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. కోతుల సమస్య సామాజిక సమస్యగా మారిందని కోతుల నివారణకు గ్రామపంచాయతీ ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టాలని, ఆయన డిమాండ్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ లో కోతుల నివారణకు చట్టం ఉందని ఆయన అన్నారు. అందుకోసం మన రాష్ట్రంలో సైతం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల పంట పొలాలు కోతుల ద్వారా నష్టం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో చిరు వ్యాపారులు పండ్ల వ్యాపారులు రోడ్డుపై ప్రయాణికులు వెలలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కోతుల నివారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశల వారి పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలిపి పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి,పొదిళ్ల చిట్టిబాబు, తీగల ఆగి రెడ్డి, మండల కమిటీ కార్యదర్శి సోమ మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు గ్రామ శాఖ కార్యదర్శిలు వల్లపు రాజు జిట్టబోయిన రమేష్, శ్రీరామోజు సువర్ణ, చిన్నపల్లి అశోక్, పిట్టల అరుణ్, బుర్ర శీను, కొట్టే కృష్ణారావు ,సిరిపెల్లి జీవన్, పురుషోత్తం రెడ్డి, గణేష్, మాధాసు శ్రావణ్, నదునూరి పుష్ప, ఇలియాస్, శ్రావణ్, ఉదయ్, కొండయ్య, ఐలయ్య ,సత్యనారాయణ, సామ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఆర్థిక లావాదేవీలు సైబర్ నేరాలపై అవగాహన

కమలాపూర్, ప్రభాత వార్త:




సాయి కృప మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం ఎస్ఈఆర్పి డిఆర్డిఏ కమలాపూర్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సభ్యులకు డిజిటల్ ఆర్థిక లావాదేవీలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. శ్రీ ధరణి ఎన్జిఓ, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల ఆదాయ అభివృద్ధికి మిల్క్ పార్లర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శ్రీనిధి ద్వారా గేదెల కొనుగోలుకు ఋణం మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. నిరాక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా అక్షరాస్యతా శిక్షణ అందించడం జరుగుతుందని వివరించారు. చదువు మధ్యలో ఆపేసిన మహిళా సభ్యులకు టాస్ ప్రోగ్రాం ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. వికలాంగులు, వృద్ధులు, కిషోర్ బాలికల కోసం సంఘాలుగా ఏర్పడి వారి అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మహిళలకు వరకట్న వేధింపులు, అత్యాచారాలు, కుటుంబ సమస్యల నుంచి బయటపడడానికి సఖి కేంద్రం ద్వారా ఆర్థిక, న్యాయ సహాయం పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం డి. లలితా, డిపిఎంలు, మండల సమైక్య అధ్యక్షులు, యూనియన్ బ్యాంక్ లీడ్ కో ఆర్డినేటర్, సర్వోదయ ఎన్జిఓ కో ఆర్డినేటర్, శ్రీ ధరణి ఎన్జీవో కోఆర్డినేటర్లు, సఖి కేంద్రం కేస్ వర్కర్ పాల్గొన్నారు.

# బయక్కపేటలో గ్రామస్తులపై అటవీశాఖ దౌర్జన్యం

పోడుభూమి చేశారని ఫారెస్టు అధికారులు లొల్లి,,

20 ఎండ్లక్రితమని గ్రామస్తులు ద్వజం,

కంచెపీకి, కాపలా మంచెకు నిప్పు పెడతమని హెచ్చరిక,

కత్తిపట్టుకుని పత్తిపంటలో తిరిగిన ఫారెస్టు పెద్దాదికారి, డి ఎఫ్ ఓ

ముందటె గ్రామస్తుల పై దుర్జన్యం,

**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 03** గ్రామస్తులపై గొడవకు దిగి దౌర్జన్యానికి పాల్పడిన అటవీశాఖ అధికారులు ఉదంతం ఇది. ఈ సంఘటన మండలంలోని బయక్కపేటలో చోటుచేసుకుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బయక్కపేటలో బుధవారం మద్యాహ్నం అటవీశాఖ అధికారులు 20 మందిదాక గ్రామం శివారులోని పత్తిపంటవద్దకు వచ్చారు. ఈవిషయం తెలసి పొలంపనులకు వెల్లిన గ్రామస్తులు అందరూ అక్కడికి చేరుకున్నారు. డి ఎఫ్ ఓ ,మేడారం రేంజర్ ఆద్వర్యంలో పెద్దగుంపుగా వచ్చారు. పోడుసాగుచేస్తున్నారని అన్నారు. లేదని 20 ఏండ్లుగా సాగుచేసు కుంటున్నామని, గ్రామస్తులు అన్నారు. సరైందికాదని కొందరు ఫారెస్టు సిబ్బంది అనడంతో, గ్రామస్తులు సముదాయించుటకు ప్రయత్నించారు. ఫారెస్టు అధికారుల్లో డి ఎఫ్ ఓ అధికారి ఎదుటనే కొందరు సిబ్బంది వెల్లిపత్తిపంట వద్దకు వెల్లిదానిచుట్టు ఉన్నటువంటి కంచెను పీకేశారు. అదికాకుండా కాపలాగ ఉన్నటు వంటిమంచెను కూలగొట్టారని ఫారెస్టు అధికారులతో గొడవకు దిగారు. ఇరువర్గాల మద్యన వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇందులో ఓ అదికారి కోపోద్రికానికి గురైచేతిలో ఇనుప కత్తివంటి వస్తువను యట్టకుని యత్తిపంట వద్దకు వెల్లివచ్చారు. ఇరువర్గాల మద్యన గొడవతీవ్రంగా చోటుచేసుకుంది చాలాసమయం దాకగొడవ జరిగిన తర్వాత గ్రామస్తులు ఫారెస్టు అధికారులను నిలదీశారు. ఈక్రమంలో ఫారెస్టు అఅధికారుల చేసెదేమి లేకపోవడంతో వెనుదిరిగి వెల్లిపోయారు. బయక్క



పేటలో ఫారెస్టు అధికారులు రెండు రోజులుగా పత్తిపంట పై దాడులకు పాల్పడి, చివరకు గ్రామస్తులతో గొడవకు దిగడం దౌర్జన్యం చేయడానికి దిగడం ఏమాత్రం బాగాలేదని గ్రామస్తులు ఆరోపించారు. 20 ఏండ్లుగా సాగు చేసు కుంటున్నామని ,చెప్పినప్ప టికి కత్తులు ఇనుపవస్తువులు చేత బట్టుకుని పత్తిపంట చుట్టుతీరగుతు భయ బ్రాంతులకు గురిచేశారని గ్రామస్తులు ఆరోపించారు. రెండురోజులుగా బయక్క పేటకు వస్తూ మాతో గొడవను సాదించినట్లుగ దౌర్జన్యానికి పాల్పడటంలో అంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అటవీశాఖ అధికారుల దాడులు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయన్నారు. కాయకష్టం చేసిపత్తిపంటను సాగుచేసు కున్నామని తెలిపారు పంటనష్టానికి ఓరోజుముందే పాల్పడినారని ఆరోపించారు. ఇకపై మళ్లీ గ్రామానికి ఫారెస్టు అధికారులు వచ్చిపంటనష్టానికి పాల్పడితె సహించేది లేదని హెచ్చరించారు.



# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎస్పీ రవీందర్

**ములుగు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ములుగు మండల జంగాలపల్లి గ్రామం రామప్ప క్రాస్ రోడ్ వద్ద ఉన్న వినాయక మండపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూనూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు డీఎస్పీ రవీందర్ మరియు ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు వేముల సమ్మి రెడ్డి, బోడిగ బిక్షపతి, ముసినపల్లి కుమార్ గౌడ్, జక్కుల రవితో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# మానకొండూరు నుండి వెల్ది వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

**ఆర్ అండ్ బి ఈఈ కీ వినతి పత్రం అందజేసిన వెల్ది యువకులు**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ నుండి వెల్ది గ్రామం వైపుగా వెళ్లే వేగురుపల్లి ప్రధాన రహదారి పై పూర్తిగా గుంతలుపడి ప్రయాణం చాలా నరకంగా ఉందని తక్షణమే రోడ్డు నూతనంగా నిర్మించాలని,లేదా తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహా చారికి బుధవారం వెల్ది గ్రామ యువకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వెల్ది అక్షయ్ తో పాటు యువకులు మాట్లాడుతూ.. వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారిపై పలుచోట్ల కాల్వార్టులు పూర్తిగా దెబ్బ తిన్నాయని, రోడ్డు అంతా గుంతలు గుంతలుగా మారి కరీంనగర్ వెళ్లాలంటే గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భారీ వర్షాలకు కురిసినప్పుడు వెల్ది గ్రామానికి రాకపోకలు నిలిచి పోతున్నాయని,రోడ్లు బాగాలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అధికారికి యువకులు వివరించారు. కరీంనగర్ నగరానికి నిరంతరం రాకపోకలు సాగించే రోడ్డు పూర్తిగా గుంతలతో అద్వానంగా ఉన్నప్పటికీ అధికారుల వైఫల్యం వల్లనే రోడ్డు ఇలా మారిందని, ఈ రోడ్డు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ సగం పనులు చేసి, మిగతా సగాన్ని గాలికి



వదిలేషాడని, కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే అతని టెండర్ రద్దు చేసి, కొత్త టెండర్ పిలవాలని, పనులు పూర్తి చేయని గుత్తెదారులని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని కోరారు. మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే రోడ్డుపై తక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున యువకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు మరమ్మత్తులు చేపడతామని గ్రామ యువతకు అధికారి ఈఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల్ బాబా, బొబ్బిలి రాజశేఖర్, వెల్ది శ్రీకాంత్, కోసునం శ్యామ్, పప్పు శివ, పప్పు రాము, విక్కీ, సునీల్,వెంకట్ రావ్ గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎంపిక

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ సమక్షములో బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో గ్రామ శాఖ అధ్యక్షులుగా సిరవేణి సంపత్ కుమార్, కార్యదర్శిగా పోతర్ల శివాంజనేయులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న తరుణంలో చట్టసభల్లో బీసీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని పెంచవలసిన అవసరం ఉంది. అందుకుగాను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో గ్రామాల్లో బీసీ సంఘాన్ని పటిష్ట పరిచి బీసీ నాయకులను అధిక సంఖ్యలో గెలిపించుకోవడానికి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ప్రాతినిధ్యాన్ని పెంచుతాం అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చెల్పూరి విష్ణుమాచారి, మార్క రాజ్ కుమార్ మండల నాయకులు, గుడిసె మల్లికార్జున్, పెసరి శ్రీనివాస్, గంగుల లింగం యాదవ్, గుజ్జుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్లు ఎదుర్కొంటున్న సూపర్ వైజర్లు

**-విరామ సమయాల్లో మైన్‌ను కంటిన్యూగా నడుపుతున్నారు.**
**- ఆపరేటర్లు పిపిఈలు ధరించడం లేదు .**
**- వెలికి తీసిన బొగ్గు సరఫరాకు మాకు బాధ్యత లేదు .**
**- గని మేనేజర్‌కు వినతి .**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణిలో పని చేస్తున్న తాము అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నామని సూపర్‌వైజర్లు అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ, ఓసిపి 5 అన్ని విభాగాల సూపర్‌వైజర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గనుల మేనేజర్లకు బుధవారం వినతి అందజేశారు. విరామ సమయంలో మైన్‌ను కంటిన్యూగా నడుపుతున్నారని, దీనికి బాధ్యులుగా సూపర్ వైజర్లను చేయడం సరికాదన్నారు. ఆపరేటర్స్ ఎవరూ కూడా ఎన్ని సార్లు తెలిపిన పిపిఇని ధరించడం లేదన్నారు. బొగ్గు సరఫరాకు సూపర్వైజర్లను బాధ్యులుగా చేయరాదన్నారు. ఒక జనరల్ అసిస్టెంట్‌ను షిఫ్టులో మల్టిపుల్ పనులలో వాడుకుంటున్న రక్షణ పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉంటాయని, జనరల్ అసిస్టెంట్‌ను షిఫ్టులో మల్టిపుల్ పనులలో వాడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సింగరేణి కేటాయించిన సమయంలో మాత్రమే తాము విధులు నిర్వహిస్తామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు ఐడి కార్డులు లేకపోతే క్వారీకి అనుమతి ఇవ్వడం లేదని, కానీ మరల మేనేజ్మెంట్ క్వార్క్ అనుమతి ఇవ్వాలని అంటున్నారని, దీనికి మేనేజ్మెంట్ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. క్వారీలోని అన్ని హాల్ రోడ్లలో రక్షణ బర్మ్ములు గానీ, డివైడర్లు గానీ, పోలీస్ బారికేడ్లు గానీ పెడితే వాటిని ప్రైవేట్ సూపర్వైజర్లు గానీ, ఇన్‌చార్జీలు వాటిని తొలగిస్తున్నందున వాటిని తొలగించకుండా తగు చర్యలు తీసుకోవాలని,దీనికి సూపర్వైజర్లను బాధ్యులుగా చేయరాదన్నారు. సూపర్వైజర్లు క్వారీ పర్యవేక్షణ చేయడానికి, వెళ్ళడానికి సరైన వాహనాలు తమకు కల్పించడం లేదని, దీని వలన తాము క్వార్ పర్యవేక్షణను చేయలేకపోవుతున్నామని,దానిపై తగు చర్యలు తీసుకోని తమకు సరైన సమయంలో వాహనాలను సమకూర్చాలన్నారు. అదేవిధంగా పలు సమస్యలపై విజ్ఞప్తి చేస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు.

## వినాయక నిమజ్జనంలో జాగ్రతలు పాటించాలి

**హుజూర్‌నగర్ క్రైమ్ , సెప్టెంబర్ 03 ,ప్రభాతవార్త:**

వినాయక నిమజ్జనం వేళ నిర్వాహకులు,భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు సూచించారు . బుధవారం మున్సిపల్ పరిధిలోని మాధవరాయినిగూడెం కాలనీ లో పోలీసు ప్రజాభరోసా కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీధుల్లో ఊరేగింపు సమయంలో, ముఖ్యంగా నిమజ్జనం చేసేటప్పుడు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనాన్నికూడా శాస్త్రోక్తంగా నిర్వహించినప్పుడే విఘ్నేశ్వరుని అనుగ్రహం పరిపూర్ణంగా కలుగుతుందన్నారు.నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు జాగ్రత్త ఉండాలని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన మైన చర్యలు తీసుకొనున్నట్లు ఆయన హెచ్చరించారు . కార్యక్రమమలో కాలనీ వాసులు పాల్గొన్నారు .

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హామీలు అమలు చేయాలి

**ఈ నెల 12న ఛలో ప్రజా భవన్ జయప్రదం చేయండి**
**సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి పిలుపు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆర్జీ 1లోని సివిక్ జోన్ల వద్ద గేట్ మీటింగ్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మద్దెల శ్రీనివాస్, వేల్పుల కుమారస్వామి, ఈసంపల్లి రాజేందర్ మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 12న ప్రజాభవన్ కార్యక్రమంలో సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, మేదరి సారయ్య, తదితరులున్నారు.

## గురువును ఎడ్ల బండి పై పూల వర్షంతో ఘన వీడ్కోలు

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని కనగర్తి జెడ్‌పీ హై స్కూల్‌లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా సేవలందించిన ఎండి. రజాక్ మియా ను విద్యార్థులు ముందుగా ఎడ్లబండిపై తీసుకువెళ్లారు ఎండి రజక్ మియా పదవీ విరమణ సందర్భంగా బుధవారం ఘనమైన వీడ్కోలు జరిగింది. 2015 నుంచి 2025 వరకు పది సంవత్సరాలపాటు విద్యాసేవలో నిరంతర కృషి చేసిన గురువును విద్యార్థులు ఎడ్లబండిపై ఊరేగింపుగా తీసుకెళ్లి పూల వర్షంతో ఆయనను గౌరవించారు ఆశ్చర్యపోయిన రజాక్ మియా మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగడమే తన జీవితానికి నిజమైన అర్ధమని ఉపాధ్యాయుడు రజాక్ మియా భావోద్వేగంతో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల ఎంఈఓ. రమేష్, ఎలుగేడు ఎం ఈ ఓ. నరేంద్ర చారి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొని రజాక్ మియా సేవలను కొనియాడారు.

## ఓదెలలో గణపతి వద్ద కుంకుమ పూజలు

**ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ రమేష్, నాయకులు**

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం వినాయకుని మండపంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా కుంకుమపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డికొండ రమేష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి ఓదెల మల్లన్న ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే సతీష్ తో పాటు ఇతర నాయకులు ఎస్సీ కాలనీ గణపతితో పాటు ఇతర గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు బాగా పండి ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణపతిని వేడుకున్నారు.అనంతరం వినాయకమండపాల వద్ద అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తీర్థాల రాములు, మాజీ వార్డు సభ్యులు కొండ్ర లక్ష్మణ్, దళిత సంఘం అధ్యక్షులు మాట్ల కుమార్,సంఘంమాజీ అధ్యక్షులు రాచర్ల ఓదెలు, నాయకులు రేగుల సదానందం, గోలి చంద్రమోళి, ముంజాల మధు ,శ్రీరాముల శ్రీనివాస్, బండారి కుమార్, రాచర్ల రమేష్, రేగుల రాజేశం ,మాట్ల రాజేశం, కొండ్ర రవి, రాచర్ల లక్ష్మణ్, రాచర్ల శ్రీనివాస్, రామంచ సతీష్ ,గడ్డం సురేష్, మహేష్ యూత్ సభ్యులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి

**ఎఐటియుసిపై కొన్ని సంఘాలు పసలేని ఆరోపణలు**
**ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణిలో ఎఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం యూనియన్ నాయకులు త్యాగం చేసి ఎన్నో హక్కులు సాధించడం వల్ల నేడు కార్మిక వర్గం వాటిని అనుభవిస్తున్నారని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో ఈపి ఆపరేటర్‌గా పని చేస్తున్న రౌతు లక్ష్మి నారాయణ ఎఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా బఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ఆయనకు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో ఏడవసారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి గెలిచిన తరువాత ఎఐటియుసి కార్మికుల పెండిరగ్ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తా ఉంటే ఓర్వలేని కొన్ని కార్మిక సంఘాలు తమ అక్కసును వెళ్ళగక్కుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, గండి ప్రసాద్, దొంత సాయన్న, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, అజీం పాషా, బుర్ర భాస్కర్, ఎం.డి.రియాజొద్దిన్ తదితరులున్నారు.